teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 239 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 31 డిసెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ׳5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## నూతన సంవత్సర వేడుకల వేళ ప్రజలకు మెట్రో శుభవార్త

### మెట్రో రైలు సమయ వేళలు పొడిగింపు

### రాత్రి 12:30 గంటల వరకు అందుబాటులో మెట్రో సర్వీసులు



హైదరాబాద్, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): నూతన సంవత్సర వేడుకల వేళ హైదరాబాద్ నగర ప్రజలకు మెట్రో అధికారులు శుభవార్త చెప్పారు. మెట్రో రైలు సమయ వేళలు పొడిగించారు. మంగళవారం రోజున రాత్రి 12:30 గంటల వరకు మెట్రో సర్వీసులు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. కొత్త సంవత్సరం సందర్భంగా

మిగతా 2 లో

# రాష్ట్రంలోని వివిధ శాఖల్లోని అధికారులపై ఏసీబీ చర్యలు

### అవినీతిపై కేసుల వివరాలు తాజాగా వెల్లడి




తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) 2024లో రాష్ట్రంలోని వివిధ శాఖల్లో పని చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంది. 170 మంది ప్రభుత్వ అధికారులు దుష్ప్రవర్తన, లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికి పోయారు. ఈ ఏడాది తెలంగాణలో అవినీతిపై ఏసీబీ ఛేదించిన కేసుల వివరాలు, సమాచారాన్ని తాజాగా పంచుకుంది.

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): అవినీతిలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, స్టాంపులు & రిజిస్ట్రేషన్ శాఖలు అగ్రస్థానంలో ఉన్నట్లు వెల్లడించింది. ఈ ఏడాది లంచం తీసుకుంటూ, దుష్ప్రవర్తనకు పాల్పడిన అధికారులు శాఖల వారీగా

పోలీసు శాఖ: కానిస్టేబుల్ నుంచి డీఎస్పీ వరకు 31 మంది లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు.

రెవెన్యూ శాఖ : 19 అధికారులు.

రిజిస్ట్రేషన్ శాఖ : 13 అధికారులు.

మిగతా 2 లో



# నూతన సంవత్సర వేడుకలపై అలర్ట్

## నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, డ్రగ్స్‌పై ఫోకస్

- రాష్ట్ర మద్యంకు బదులు ఇతర రాష్ట్రాల మద్యంకు అనుమతి లేదు
- వినియోగిస్తే కఠిన చర్యలు, కేసులు నమోదు
- ఎక్సైజ్ శాఖ అధికారుల హెచ్చరికలు
- నిఘా బృందాలతో ముమ్మరంగా తనిఖీలు
- 42 ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు





హైదరాబాద్, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): కొత్త సంవత్సరం వేడుకలకు సిద్ధమవుతున్న హైదరాబాద్ నగరవాసులు బీ అలర్ట్. డిసెంబరు 31 రాత్రి జరుపుకునే న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ పార్టీల్లో ఎవరైనా తెలంగాణ మద్యం

మిగతా 2 లో




## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

### రాష్ట్ర వ్యాప్తంగా భారీగా ఐపీఎస్‌లను బదిలీలు

హైదరాబాద్, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా 10 మంది ఐపీఎస్‌లను బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. 2021-22 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్‌లను బదిలీ చేసింది సర్కార్. బదిలీ అయిన అధికారుల

మిగతా 2 లో




## పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో కొత్తగా ఏఐ ఆధారిత "డీట్"

### వాస్తవ సందేశాల అందజేతకు కార్యాచరణ

హైదరాబాద్, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమల శాఖ కొత్తగా ఏఐ ఆధారిత డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రభుత్వ

మిగతా 2 లో



## దివంగత మన్మోహన్‌సింగ్‌కు భారతరత్నకై అసెంబ్లీ తీర్మానం

### మన్మోహన్ సింగ్ మృతిపై అసెంబ్లీ సభ్యులు సంతాపం

హైదరాబాద్, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): మాజీ ప్రధాని, దివంగత మన్మోహన్ సింగ్ కు భారత రత్న ఇవ్వాలని తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. మన్మోహన్ సింగ్ మృతిపై అసెంబ్లీ సభ్యులు సంతాపం ప్రకటించారు. దేశానికి

మిగతా 2 లో

# తెలంగాణ ప్రజా ప్రతినిధులకు ఏపీ సీఎం శుభవార్త

### టిటిడి నిర్ణయానికి సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

### ప్రజా ప్రతినిధుల లేఖలను పరిగణలోకి తీసుకోవాలని నిర్ణయం



తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజా ప్రతినిధులకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు శుభవార్తను అందించాడు. రెండు రోజుల క్రితం తిరుమల తిరుపతి తీసుకున్న నిర్ణయానికి సీఎం చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. టీటీడీ బోర్డు తిరుమలలో తెలంగాణకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ఇతర ప్రజా ప్రతినిధుల లేఖలను పరిగణలోకి

మిగతా 2 లో




## న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ వేళ 4వీలర్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం

న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ వేళ తెలంగాణ ఫోర్ వీలర్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈరోజు (31వ డిసెంబర్) రాత్రి 10 నుండి అర్ధరాత్రి 1 వరకు ఉచిత రవాణా సదుపాయం కల్పించనున్నట్లు తెలిపింది.

హైదరాబాద్, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధిలో ఉచిత రవాణా సదుపాయం అందిస్తామని తెలంగాణ ఫోర్ వీలర్ డ్రైవర్స్ అసోసియేషన్ & తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్

మిగతా 2 లో



## రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో నిబద్ధతను కొనసాగిస్తాం

### మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ సత్య నాదెళ్ల

తెలంగాణ ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉండాలనే తమ నిబద్ధతను కొనసాగిస్తామని మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ సత్య నాదెళ్ల తెలిపారు.

హైదరాబాద్, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని సత్య నాదెళ్ల నివాసంలో ఆయనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం సోమవారం భేటీ అయింది. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి, భవిష్యత్ అవసరాలకు తగినట్లు మౌలిక సదు-పాయాలను మెరుగుపర్చే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతను సత్య నాదెళ్ల

మిగతా 2 లో

## కొత్త ఏడాది వేడుకలకు రెడీ అవుతోన్న హైదరాబాద్

### గ్రాండ్ గా వెల్‌కంకి తోచిన విధంగా సెలబ్రేషన్స్ ప్లానింగ్



హైదరాబాద్, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): కోత్త ఏడాది 2025 వేడుకలకు హైదరాబాద్ సిటీ రెడీ అవుతోంది. ఇప్పటికే ఈవెంట్స్ ఫిక్స్ అయి-ఎపోయాయి జనం కూడా గ్రాండ్ గా వెల్ కం చెప్పటానికి ఎవరికి తోచిన విధంగా వాళ్లు సెలబ్రేషన్స్ ప్లానింగ్ లో ఉన్నారు. ఈరోజు సాయంత్రం 6 గంటల నుంచి 2025, జనవరి ఒకటో తేదీ అర్ధరాత్రి ఒంటి గంట వరకు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కు ప్రభుత్వం

మిగతా 2 లో




## 2025లో తొలిసారిగా ప్రపంచ ఆడియో విజువల్ సమ్మిట్

### వేవ్స్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న భారత్

2025లో తొలిసారిగా వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)కి భారతదేశం ఆతిథ్యం ఇవ్వనుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశ సృజనాత్మక కమ్యూనిటీ యొక్క చైతన్యవంతమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, వేవ్స్ కోసం సన్నాహాల్లో యువ సృష్టికర్తల కీలక పాత్రను ఆయన నొక్కి చెప్పారు.

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): భారతదేశం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి కీలకమైన చోదకమైన, అభివృద్ధి చెందుతున్న సృష్టికర్త ఆర్థిక వ్యవస్థకు దేశ యువత యొక్క ఉత్సాహం మరియు

మిగతా 2 లో



## ఎవరెస్ట్ అంత ఎదిగిన గురుకులాల గౌరవం ఏడాదిలో పడిపోయింది

### ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): పదేండ్లలో ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తు ఎదిగిన గురుకులాల గౌరవం ఏడాదిలో ఎందుకు పడిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

మిగతా 2 లో

## ఇన్‌ఫ్లుయెన్సర్లారా.. కాసులకి కక్కుర్తి పడకండి



- టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ట్వీట్
- బెట్టింగ్ యాప్ ప్రమోషన్లపై స్పందించిన సజ్జనార్

02

# నూతన సంవత్సర వేడుకలపై అలర్ట్




మొదటి పేజీ తరువాయి

బదులు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకున్న మద్యం వినియోగిస్తే కఠిన చర్యలు, కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ శాఖ అధికారులు హెచ్చరించారు. ఎక్సైజ్‌తో టీజీన్యాబ్ ఇతర నిఘా బృందాలతో తనిఖీలు ముమ్మరంగా చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఎక్సైజ్ శాఖ నుంచి 42 ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, డ్రగ్స్‌పై ఫోకస్ పెట్టనున్నారు. అనుమతి లేని ఈవెంట్ పార్టీలపై కూడా నిఘా గట్టిగా ఉండనుంది. కొత్త సంవత్సర స్వాగత సంబరాలపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసింది. ఎక్సైజ్ శాఖ నుంచి ఎస్‌టిఎఫ్ ( స్టేట్ టాస్క్ ఫోర్స్), డీటీఎఫ్ ( డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్) ఎక్సైజ్, ఇతర టీమ్‌లు తనిఖీల్లో భాగం కానున్నాయి. కొన్ని టీమ్‌లు టీజీ న్యాబ్‌తోను, మరికొన్ని టీమ్‌లు పోలీసులతో కలిసి తనిఖీలు నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ వెల్లడించింది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్ లో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

**హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు:**

- నూతన సంవత్సరం వేడుకలు దృష్టిలో పెట్టుకుని పలు ఆంక్షలు విధించిన సైబరాబాద్ పోలీసులు
- సైబరాబాద్ పరిధిలో డిసెంబర్ 31వ తేది రాత్రి 10 గంటల నుంచి జనవరి 1, 2025 ఉదయం 5 గంటల వరకు ఫ్లైఓవర్లు మూసివేత
- ఔటర్ రింగ్ రోడ్డుపై కేవలం ఎయిర్ పోర్టుకు వెళ్లే వాహనాలకు మాత్రమే అనుమతి
- సైబరాబాద్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు తెలిపిన పోలీసులు
- సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఖాకీల హెచ్చరిక






## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం




మొదటి పేజీ తరువాయి

వివరాలు ఇలా ఉన్నాయి.
తెలంగాణలో 10మంది ఐపీఎస్ అధికారులు బదిలీ.
ఉట్నూర్ ఏఎస్పీగా కాజల్.
ఆసిఫాబాద్ ఏఎస్పీగా చిత్తరంజన్.
భువనగిరి ఏఎస్పీగా రాహుల్‌రెడ్డి.
దేవరకొండ ఏఎస్పీగా మౌనిక.
కామారెడ్డి ఏఎస్పీగా చైతన్యరెడ్డి.
నిర్మల్ ఏఎస్పీగా రాజేష్ మీనా.
జనగామ ఏఎస్పీగా చేతన్ నితిన్.
కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా శుభం ప్రకాష్.
భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్.
డీజీపీ ఆఫీస్‌కు అంకిత్‌కుమార్ అటాచ్.

## రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో నిబద్ధతను కొనసాగిస్తాం

మొదటి పేజీ తరువాయి

ప్రశంసించారు. నైపుణాభివృద్ధి, మెరుగైన మౌలిక వసతులే ఆర్థికాభివృద్ధికి దోహదపడి హైదరాబాద్‌ను ప్రపంచంలోని టాప్ 50 నగరాల్లో ఉంచగలవని సత్య నాదెళ్ల అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని తొలి సాంకేతిక సంస్థల్లో మైక్రోసాఫ్ట్ ఒకటని ప్రస్తుతం 10,000 మందికి ఉపాధి కల్పిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్య నాదెళ్లకు తెలిపారు. రాష్ట్రంలో 600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్లలోనూ మైక్రోసాఫ్ట్ పెట్టుబడి పెట్టిందని హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెంచుతూ పోతున్నందుకు సత్య నాదెళ్లకు సీఎం రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌ను టెక్నాలజీ డొమైన్‌లో ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారిస్తున్న ఏఐ, జెఎన్ ఏఐ, క్లౌడ్‌తో సహా వివిధ సాంకేతిక అవసరాలకు అనుగుణమైన వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు మైక్రోసాఫ్ట్ మద్దతుగా నిలవాలని సీఎం రేవంత్, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సత్య నాదెళ్లకు విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ, కొత్త మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల అభివృద్ధి, రాష్ట్రంలో మౌలిక వసతులు కల్పనకు అమలు చేస్తున్న ప్రణాళికలు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వంటి సంస్థల ద్వారా పరిశ్రమలకు అవసరమైన ప్రతిభావంతులను అందుబాటులో ఉంచేందుకు తాము చేస్తున్న కృషిని సత్య నాదెళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు.



## కొత్త ఏడాది వేడుకలకు రెడీ అవుతోన్న హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

అనుమతి ఇచ్చింది. శాంతి భద్రతలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా ఈరోజు రాత్రి 10 గంటలకు హైదరాబాద్ సిటీలోని అన్ని ఫ్లై ఓవర్లను మూసివేస్తున్నారు పోలీసులు. మద్యం మత్తులో కావొచ్చు ర్యాష్ డ్రైవింగ్ కావొచ్చు ఫ్లై ఓవర్లపై సెలబ్రేషన్స్ కావొచ్చు కారణం ఏదైనా సరే హైదరాబాద్ సిటీలోని అన్ని ఫ్లై ఓవర్లను మూసివేయనున్నారు. తిరిగి జనవరి ఒకటో తేదీ ఉదయం 6 గంటలకు అన్నింటిని ఓపెన్ చేయనున్నారు. ఫ్లై ఓవర్లను డిసెంబర్ 31 అర్ధరాత్రి 2 గంటల వరకు మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు. రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్టుకు వెళ్లే ప్రయాణికుల కోసం వేవలం పీవీ ఎక్స్ ప్రెస్ వే మాత్రం అందుబాటులో ఉంచుతారు. పాస్ పోర్ట్, ఫ్లైట్ టికెట్ చూపిస్తేనే అనుమతి ఉంటుందని పోలీసులు తెలిపారు. న్యూ ఇయర్ సందర్భంగా మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు ఎన్టీఆర్ మార్గ్, పీవీ ఎక్స్ ప్రెస్ వే, ట్యాంక్ బండ్ మీదుగా వెహికిల్స్ కు అనుమతి ఉండదని పోలీసులు తెలిపారు. ఫ్లై ఓవర్ల మూసివేతతో ఈ కింది మార్గాలలో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉంది.

ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ నుంచి నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్
ఎన్టీఆర్ మార్గ్ మీదుగా బీఆర్ కే భవన్, తెలుగు తల్లి జంక్షన్, ఇక్బాల్ మినార్, లక్డికాపూల్, అయోధ్య జంక్షన్
బర్టీ జంక్షన్ నుంచి అప్పర్ ట్యాంక్ బండ్, ఇక్బాల్ మినార్, రవీంద్ర భారతి, ఖైరతాబాద్ మార్కెట్, నెక్లెస్ రోటరీ, ఖైరతాబాద్ (వినాయక జంక్షన్), సెన్సేషన్ థియేటర్, రాజ్ దూత్ లానే
నల్లగుట్ట రైల్వే బ్రిడ్జి, సంజీవయ్య పార్కు, రాణిగంజ్ వైపు వెళ్లే పీవీ మార్గ్, మినిస్టర్ రోడ్, సెయిలింగ్ క్లబ్, కవాడిగూడ ఎక్స్ రోడ్, లోయర్ ట్యాంక్ బండ్, కట్టమైసమ్మ టెంపుల్, అశోక్ నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్
సెక్రెటేరియట్ పక్కన ఉన్న మింట్ కంపౌండ్ రోడ్డు కూడా మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు.
ఇక న్యూ ఇయర్ కారణంగా సిటీలోకి భారీ వాహనాలకు అనుమతి లేదని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తారని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిత్యం పర్యవేక్షిస్తుంటారని, సహకరించాలని పోలీసులు కోరారు.

## ఇన్‌ఫ్లుయెన్సర్లారా.. కాసులకి కక్కుర్తి పడకండి



తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లారా కాసులకి కక్కుర్తి పడకండి అని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ట్వీట్ చేశారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లపై స్పందించిన ఆయన ట్విట్టర్ లో బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసే ఓ వీడియోను పోస్ట్ చేశారు. దీనిపై ఆయన ఇన్‌ఫ్లుయెన్సర్లు ఎంతో మంది ప్రాణాలను బలి తీసుకుంటున్న బెట్టింగ్ యాప్ లను ప్రచారం చేయకండి అని సూచించారు. రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావొచ్చని మీరు సోషల్ మీడియాలో వదిలే ఇలాంటి వీడియోల వల్ల అమాయకులు ఆన్ లైన్ బెట్టింగ్ మహమ్మారికి వ్యసనపరులు అవుతున్నారని, బంగారు జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారని తెలిపారు. అలాగే మీ స్వలాభంకోసం ప్రజాశ్రేయస్సును విస్మరించడం ఎంత వరకు సమంజసం అని, సమాజ క్షేమం పట్టని మీ పెడధోరణులు క్షమించరానివి అని మండిపడ్డారు. కష్టపడకుండానే కాసులు పోగేసుకోవాలన్న ఆలోచన అనర్థదాయకమైనదని యువత గుర్తించాలని హితవు పలికారు. ఇక స్వార్థ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల మాటలు నమ్మి చాపకిందనీరులా సామాజిక సంక్షోభాన్ని సృష్టిస్తున్న ఆన్ లైన్ బెట్టింగ్ మాయలో పడకండి అని, ఇలాంటి సంఘవిద్రోహ శక్తులకు దూరంగా ఉండండి అని హెచ్చరిస్తూ సజ్జనార్ ఈ పోస్ట్ ను తెలంగాణ డీజీపీ, హైదరాబాద్ పోలీసులకు ట్యాగ్ చేశారు.


## తెలంగాణ ప్రజా ప్రతినిధులకు ఏపీ సీఎం శుభవార్త



మొదటి పేజీ తరువాయి

తీసుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా వారంలో రెండు రోజుల పాటు తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలపై తిరుమల దర్శనం ఇవ్వాలని టీటీడీ తీసుకున్న నిర్ణయంపై సోమవారం ఏపీ సీఎం చంద్రబాబు సుముఖత చూపడంతో పాటు పలు ఫైలుపై సంతకం చేశారు. దీంతో వచ్చే కొత్త సంవత్సరం నుంచి తిరుమలలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల లేఖలపై వారానికి నాలుగు సార్లు దర్శించుకోవచ్చు. ఇందులో వారానికి రెండుసార్లు బ్రేక్ దర్శనం, అలాగే మరో రెండు సార్లు రూ.300 దర్శనాలు చేసుకునేందుకు టీటీడీ వీలు కల్పించింది. అయితే గతంలో 2019 కి ముందు తిరుమలలో అన్ని ప్రాంతాల వారి లేఖలను పరిగణలోకి తీసుకుని దర్శనాలకు అనుమతి ఇచ్చేవారు. కానీ 2019 తర్వాత వైసీపీ అధికారం ఉన్న కాలంలో 2024 వరకు తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధుల లేఖలను అనుమతించ లేదు. దీంతో సౌత్ ఇండియాలో అతిపెద్ద పుణ్యక్షేత్రాల్లో ఒకటైన తిరుమల లో తెలంగాణ ప్రాంతంపై వివక్ష చూపడం సరికాదని పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దీంతో కొత్తగా టీటీడీ చైర్మన్ బాధ్యతలు తీసుకున్న బీఆర్ నాయుడు తెలంగాణ ప్రజాప్రతినిధుల అసహనంపై చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు.

## 2025లో తొలిసారిగా ప్రపంచ ఆడియో విజువల్ సమ్మిట్




మొదటి పేజీ తరువాయి

వారి సహకారం పట్ల శ్రీ మోదీ గర్వం వ్యక్తం చేశారు. హృదయపూర్వక నివాళిగా, 2024లో భారతీయ సినిమాకి చెందిన అనేకమంది దిగ్గజ వ్యక్తుల 100వ జన్మదినోత్సవాలను కూడా ప్రధానమంత్రి తెలియజేసారు. భారతదేశపు మృదు శక్తిని తన కలకాలం చిత్రాల ద్వారా ప్రదర్శించడంలో రాజ్ కపూర్ పాత్రను, మహమ్మద్ రఫీ యొక్క మంత్రముగ్ధులను చేసే స్వరం అన్ని తరాలకు ప్రతిధ్వనిస్తూనే ఉందని ఆయన జరుపుకున్నారు. మరియు ప్రతిబింబిస్తూనే తెలుగు సినిమాని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో అక్కినేని నాగేశ్వరరావు చేసిన కృషి భారతీయ సంప్రదాయాలు. ఈ ఇతిహాసాలు భారతీయ సినిమా యొక్క స్వర్ణ యుగాన్ని ఎలా రూపుదిద్దాయో మాత్రమే కాకుండా భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని ఎలా బలోపేతం చేశాయో, తరతరాలు ఆరాధించడానికి మరియు స్ఫూర్తిని పొందేందుకు శాశ్వతమైన వారసత్వాన్ని ఎలా మిగిల్చిందో ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు.

## రాష్ట్రంలోని వివిధ శాఖల్లోని అధికారులపై ఏసీబీ చర్యలు

మొదటి పేజీ తరువాయి

పంచాయత్ రాజ్ శాఖ: 24 మంది అధికారులు.

**ఈ ఏడాది ప్రధాన కేసులు:**

కుషాయిగూడకు చెందిన పోలీసు ఇన్‌స్పెక్టర్, సబ్-ఇన్‌స్పెక్టర్ ఓ కేసును క్లోజ్ చేసేందుకు రూ. 3 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. అలాగే హైదరాబాద్ సీసీఎస్ ఇన్స్పెక్టర్ రూ.15 లక్షలు లంచం డిమాండ్ చేశాడు. రూ. 3 లక్షలు అడ్వాన్స్ తీసుకుంటూ ఏసీబీ అధికారులు చేతికి చిక్కాడు. అప్పటికే రూ. 5 లక్షలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. సంగారెడ్డి ఇన్‌స్పెక్టర్ ఓ కేసులో రూ.1.5 కోట్లు డిమాండ్ చేశాడు. ముందుగా రూ. 5 లక్షలు పుచ్చుకుంటుండగా అడ్డంగా దొరికి పోయాడు.

**ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు**

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణపై ఏసీబీ చర్యలు తీసుకుంది. అతని వద్ద 214 ఎకరాల భూమి, 29 ప్లాట్లు, బ్రాండెడ్ వాచ్‌లు, ఐఫోన్‌లు వంటి విలాసవంతమైన వస్తువులతో సహా రూ. 250 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించింది. నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వద్ద రూ.100 కోట్ల విలువైన ఆస్తులను కనుగొన్నారు. హైదరాబాద్ సీపీఎస్ ఏసీపీ వద్ద రూ. 3.95 కోట్ల విలువైన అక్రమ ఆస్తులు ఉన్నట్లు గుర్తించి చర్యలు తీసుకుంది. శామీర్‌పేట తహశీల్దార్ రూ. 20 లక్షలు లంచం డిమాండ్ చేసి రూ.10 లక్షలు నగదు తీసుకుంటూ పట్టుబడ్డాడు.

**నేరారోపణలు:**

ఇదిలా ఉండగా ఈ ఏడాది ఏసీబీ నిందితులుగా తేల్చిన 170 మంది ప్రభుత్వ అధికారుల్లో 12 మంది దోషులుగా కోర్టు నిర్ధారించింది. వారికి 1-4 సంవత్సరాల వరకు జైలు శిక్షలు విధించింది.

## పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో కొత్తగా ఏఐ ఆధారిత "డీట్"

మొదటి పేజీ తరువాయి

శాఖలు, ప్రైవేట్ సంస్థలు, విద్యా సంస్థల సమన్వయంతో ఉద్యోగార్థులకు, ఉద్యోగదారులకు మధ్య వారధిగా ఉండేలా ఈ ఏఐ ఆధారిత డిజిటల్ ప్లాట్ ఫారమ్ ను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఈ ప్లాట్ ఫారమ్ ఉద్యోగార్థుల నైపుణ్యాలతో ఉద్యోగ అవకాశాలను సరిపోల్చి అందుకు సంబంధించి సమయానుకూల వాస్తవ సందేశాలను అందజేస్తుంది. వివిధ కంపెనీలు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలు, అప్రెంటీస్ షిప్, ఇంటర్న్ షిప్ ల వివరాలు ఈ పోర్టల్ లో అందుబాటులో ఉంచుతారు. నిరుద్యోగులతో పాటు ఫైనల్ ఇయర్ లో ఉన్న విద్యార్థులు తమ వివరాలు నమోదు చేసుకోవడం ద్వారా సులభంగా ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకునే అవకాశం దక్కనున్నది. వివరాలు నమోదు చేసుకున్న అభ్యర్థులకు కంపెనీలు తమ అవసరాలకు తగిన ఉపాధి అవకాశాలకు సంబంధించిన మెసేజులు, ఈ-మెయిల్స్ పంపడంతో పాటు కాల్స్ చేసి ఇంటర్వ్యూలకు పిలుస్తాయి. అభ్యర్థులు ఇచ్చే వివరాలతో ఈ పోర్టల్ రెజ్యూమ్ ను బిల్డ్ చేసుకుని ఇంటర్వ్యూ తరయారీకి మద్దతుగా నిలుస్తుంది. ఈ పోర్టల్ ద్వారా ఇటు ఉద్యోగార్థులతో పాటు ఉద్యోగదారులకు ప్రయోజనం కలగనున్నది. విభిన్న రకాల నైపుణ్యం, అర్హత గల అభ్యర్థులతో అనుసంధానం ద్వారా మెరుగైన నైపుణ్యాలు కలిగిన వారికి ఎంపిక చేసుకునే వీలు కంపెనీలకు కలగనున్నది.

**డీట్ లో ఉద్యోగార్థుల నమోదు ప్రక్రియ:**

గూగుల్ ప్లే స్టోర్ కు వెళ్లి డీట్ యాప్ ను డౌన్ లోడు చేసుకోవాలి. అక్కడ ఉద్యోగార్థిగా సైన్ అప్ చేసుకోవాలి. తర్వాత పేరు, ఇంటి పేరు, మొబైల్ నెంబర్, మెయిల్ ఐడి, డేట్ ఆఫ్ బర్త్, లింగం, విభన్న వికలాంగులు, సామాజిక స్థితి, చిరునామా వంటి ప్రాథమిక వివరాలు సమర్పించి సైన్ అప్ అవ్వాలి. తెలిసిన భాషలు, అత్యున్నత విద్యార్హత, నైపుణ్యాలు, విద్యాభ్యాస సమాచారం, అనుభవం వంటి ప్రొఫైల్ సమాచారాన్ని పూరించి దరఖాస్తు సమర్పించాలి.
సైన్ అప్ తర్వాత యాప్ లాగిన్ చేసుకుని మెనూకి వెళ్లాలి. ఉద్యోగాలను అన్వేషించాలి. అక్కడ మీకు సరిపోలే ఉద్యోగాల వివరాలు తెలుసువచ్చు. అలాగే నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు సెక్షన్ లో అందుబాటులో ఉన్న నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాల గురించి తెలుసుకోవచ్చు. అకౌంట్ అప్ డేట్, కార్యచరణ, సంభాషణలు, షెడ్యూల్ చేయబడిన ఇంటర్వ్యూల వివరాలు, డీట్ నుంచి వెలువడే ప్రకటనలు అన్ని ఇక్కడ చూసుకునే వీలు ఉంటుంది.

## న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ వేళ 4వీలర్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు షైఖ్ సలాహుద్దీన్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకోసం 500 కార్లు, 250 బైక్ టాక్సీలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సేవల కోసం కోసం 9177624678 నంబర్ ను సంప్రదించాలని సూచించారు. 2017 నుండి, మా సంఘం "హమ్ ఆప్కే సాథ్ హై" పబ్లిక్ సర్వీస్ క్యాంపెయిన్ ద్వారా రోడ్డు భద్రత కోసం నిరంతరం పని చేస్తోందని తెలిపారు.

## దివంగత మన్మోహన్ సింగ్ కు భారతరత్నకై అసెంబ్లీ తీర్మానం

మొదటి పేజీ తరువాయి

ఆయన సేవలను అసెంబ్లీ వేదికగా కొనియాడారు. మన్మోహన్ సింగ్ తెలంగాణ ఆత్మబంధువుల అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ గడ్డపై మన్మోహన్ సింగ్ విగ్రహం పెట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. హైదరాబాద్ ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్‌లో ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తామని, సభ్యుల సలహాలు, సూచనలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మన్మోహన్ సింగ్‌ను తెలంగాణ సమాజం గుండెల్లో పెట్టుకుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని మహబూబ్ నగర్ నుంచే ప్రారంభించారని గుర్తు చేశారు. మన్మోహన్ సింగ్ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎవరెస్ట్ అంత ఎదిగిన గురుకులాల గౌరవం ఏడాదిలో పడిపోయింది

మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ ప్రశ్నించారు. గురుకులాలను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టే ప్రయత్నం చేస్తున్నారా అని మండిపడ్డారు. ఇది కక్ష్యా, శిక్ష్యా లేక నిర్లక్ష్యమా అని ఎక్స్ వేదికగా కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీశారు. మండలానికి ఒక్క గురుకుల పాఠశాలకు మాత్రమే పరిమితం చేసే కుట్ర దాగి ఉందా అని సందేహం వ్యక్తం చేశారు. అందుకే ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల్లో, విద్యార్థుల తల్లిదండ్రులలో అభద్రతా భావం పెంచుతున్నారా అన్నారు. ఏడాదిలో 50 మందికి పైగా విద్యార్థులు మరణించినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని దుయ్యబట్టారు. ప్రతిష్ఠాత్మకంగా సీఎం నుంచి మంత్రుల వరకు కామన్ డైట్ అంటూ అట్టహాసంగా ప్రారంభించింది ఆరంభ శూరత్వమేనా అంటూ విమర్శించారు. కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శం, నేడు అంతులేని నిర్లక్ష్యమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు గురుకులాల నుండి పారిపోయే పరిస్థితికి కారణమెవ్వరని ప్రశ్నించారు.

## నూతన సంవత్సర వేడుకల వేళ ప్రజలకు మెట్రో శుభవార్త



మొదటి పేజీ తరువాయి

డిసెంబర్ 31న వేడులకు జరుపుకొనే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా హైదరాబాద్ మెట్రో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా మరిన్ని మెట్రో రైళ్లను నడపున్నట్లు తెలిపింది. అర్థరాత్రి వరకు వేడుకలు జరుపుకొని సురక్షితంగా ఇంటికి వెళ్లేందుకు ఈ సమయం వేళలు పొడిగించినట్లు తెలుస్తోంది. మెట్రో యాజమాన్యం నిర్ణయంపై నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## అదానీ అవినీతిపై ఉలకరు.. పలకరు!

రాజ్యాంగ వ్యవస్థలను, విలువలను, కనీసమైనా ప్రజాస్వామిక, నాగరిక సంప్రదాయాలను కూలదోయడంలో, ధ్వంసం చేయడంలో సంఘ్ పరివార్ చూపుతున్న శక్తి ఆశ్చర్యం గొలుపుతున్నది. ఇంతకన్నా పతనం, దుర్మార్గం సాధ్యమా అనుకున్న ప్రతిసారీ, దిగజారడానికి మరొకమెట్టు ఉందని సంఘ్ పరివార్ చూపుతున్నది. ఈ పది సంవత్సరాలలో పార్లమెంటరీ రాజకీయ, అధికార, ఆర్థిక, విద్య, సామాజిక, సాంస్కృతిక విలువల, న్యాయ వ్యవస్థలలో ప్రతి ఒక్క దాన్నీ కనీవినీ ఎరగనంత ధ్వంసం చేసి, వాటి అసలు స్వరూపం నుంచి తారుమారు చేసి, రూపంలో యథాతథంగా కనబడుతున్నప్పటికీ సారం లో డొల్లలుగా మార్చేసిన ఘనచరిత్ర సంఘ్ పరివార్‌ది. మూడో దఫా అధికారం వచ్చిన తర్వాత మరింత నిస్సిగ్గుగా, దుర్మార్గంగా సాగనున్నదని సూచనలు కనబడుతున్నాయి. రెండో దఫా చివరిలో తన అనుంగు మిత్రుడు గౌతమ్ అదానీ అక్రమాలు బైటపడుతుండగా రక్షించడానికి ప్రారంభమయిన ఈ భారత్ తోడో కార్యక్రమం మూడో దఫా మొదట్లోనే మరొక మలుపు తిరిగి, సెబి వంటి స్వతంత్ర నియంత్రణా వ్యవస్థలను కూడా డొల్ల చేసే దిశగా ముందుకు సాగుతున్నది. 2023 జనవరిలో బైటపడిన అదానీ కంపెనీల స్టాక్ మార్కెట్ అక్రమాలలో ప్రధానమైనది. అన్నపేరుతో నడిచే కంపెనీల నుంచి తమ్ముడి కంపెనీల షేర్లలోకి అక్రమ నిధుల బట్వాడా జరిగిందనేది. దాన్ని భారత స్టాక్ మార్కెట్ పరిభాషలో రిలేటెడ్ పార్టీ ట్రాన్సాక్షన్ (సంబంధిత వ్యక్తుల లావాదేవీలు) అంటారు. అటువంటి లావాదేవీలు స్టాక్ మార్కెట్ వ్యాపారాన్ని తారుమారు చేసే, అక్రమాలతో నింపే అవకాశం ఉందని, అందువల్ల ఆ లావాదేవీలను నియంత్రించడానికి, అడ్డుకోవడానికి, ఆంక్షలు విధించడానికి స్వతంత్ర సంస్థ అవసరమనే భావనతో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజెస్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) అనే నియంత్రణా సంస్థ ఏర్పడింది. భారత పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పడిన ఈ చట్టబద్ధ సంస్థ కర్తవ్యం ప్రజల తరపున చిన్న మధ్యతరగతి మదుపుదారుల ప్రయోజనాలు రక్షించడం. స్టాక్ మార్కెట్ దిగ్గజాలు, కార్పొరేట్ సంస్థలు, సంపన్నులు తమ ఆర్థిక బలాన్ని ఉపయోగించి స్టాక్ మార్కెట్‌ను అల్లకల్లోలం చేయకుండా, చిన్న మదుపుదార్ల సంపద కొల్లగొట్టకుండా చూడడం.భారత స్టాక్ మార్కెట్ల చేసులో కార్పొరేట్ దొంగ గొడ్లుపడి నాశనం చేయకుండా భారత పార్లమెంటులో ప్రజాప్రతినిధులు ఏర్పాటు చేసిన కంచె అది. కాని ఆ కంచె దొంగ గొడ్ల మేతను చూసీచూడనట్టు ప్రవర్తిస్తున్నదని 2023 జనవరి హిండెన్ బర్గ్ నివేదిక ఆ గొడ్లు ఎక్కడ ఎట్లా మేశాయో ఉదాహరణలు చూపింది. అప్పటికి ఇంకా చేసును కాపాడవలసిన కంచె ఎందుకు కాపాడకుండా ఉండిపోయింది. అనే అమాయక ప్రశ్న దగ్గరికి మాత్రమే చేరాం. సంపద ఎక్కడి నుంచి వచ్చిందో, సక్రమ మార్గాలలో వచ్చిందో, అక్రమ మార్గాలలో వచ్చిందో చెప్పనక్కరలేని, పన్నులు చెల్లించనక్కరలేని, పన్ను రహిత దేశాలలో డొల్లకంపెనీలు పెట్టిన అన్న భారతదేశంలోని తమ్ముడి కంపెనీ షేర్లు కొని, కొన్నట్టుగా నటించి మాయచేస్తుంటే పట్టుకోవలసిన నియంత్రణా సంస్థ ఎందుకు పట్టుకోలేదు అని అప్పటి ప్రశ్న. ఆ నివేదిక బైటపడగానే దేశంలో వ్యవస్థల విధ్వంస చిహ్నాలు మరొకసారి బైటపడడం మొదలయింది. నియంత్రణా సంస్థ తన తప్పును ఒప్పుకోకపోగా బుకాయింపులు మొదలుపెట్టింది. మసిపూసి మారేడుకాయ చేసిన రెండు నివేదికలనూ సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ మధ్యలో అధికారికంగా ప్రభుత్వ సంస్థలూ, అనధికారికంగా సంఘ్ పరివార్ సంస్థలూ గౌతమ్ అదానికి రక్షణ కావచాలు తయారు చేశాయి. ఆ ప్రహసనం ఒక వైపు సాగిస్తూనే, మరొకవైపు హిండెన్ బర్గ్ పరిశోధనా సంస్థకే సంజాయిషీ నోటీసులూ, బోనెక్కించే ప్రయత్నాలూ, బెదిరింపులూ సాగించాయి. మహా ఘనత వహించిన భారత ప్రభుత్వ వ్యవస్థలు. ఈ తాటాకు చప్పుళ్లకు బెదరని హిండెన్ బర్గ్ తన పరిశోధనలు కొనసాగించి తీగ లాగుతూ డొంకలో ప్రవేశించింది. అసలు కంచెకే దొంగతనంలో భాగం ఉందని సాక్ష్యాధారాలు సంపాదించి, ఈ ఆగస్టులో మరొక నివేదిక విడుదల చేసింది. ఈ కొత్త నివేదిక భారత ఆర్థిక వ్యవస్థలో అత్యంత ప్రధానమైన నియంత్రణా యంత్రాంగపు అత్యున్నతాధికారులు ఎట్లా అదానీ ప్రయోజనాలు రక్షించడానికి, పనిలో పనిగా తమ పనులు చక్కబెట్టుకోవడానికి పని చేస్తున్నారో చూపించింది. ఈ క్రమంలో ఏడాదిన్నర కింద బైటపెట్టిన ఆర్థిక అరాచకత్వాన్ని, అవినీతిని, మహా కుంభకోణాన్ని, అంతిమంగా భారత ప్రజల సంపద లూటీని ప్రభుత్వమూ, ప్రభుత్వ పక్షమూ, దాని పరివారమూ, అధికార వ్యవస్థలూ పెంచి పోషిస్తున్నాయో చూపెట్టింది. హిందూ ఐక్యత, దేశభక్తి, దేశాన్ని శక్తిమంతం చేయడం అనే ముసుగులతో సంఘ్ పరివార్ అసలు లక్ష్యం దేశ సంపదలను అంతకంతకూ ఎక్కువగా కేంద్రీకృతం చెయ్యడం, పిడికెడు మంది ప్రయోజనాల కోసం నూట నలభై కోట్ల ప్రజల ప్రయోజనాలను బలిపెట్టడం. సమాజం మీద, వనరుల మీద, సంపద మీద కొద్ది మంది అధికారాన్ని స్థాపించే, బలోపేతం చేసే విష విద్వేష విభజన వ్యూహం అది. మనుస్మృతి, వర్ణాశ్రమ ధర్మం, హిందుత్వ బ్రాహ్మణీయ ఫాసిజం కోరుకునే వ్యవస్థ అది. దానికి సామ్రాజ్యవాద దళారీ షోకులు అద్దుతున్న పాలన ఇది. తెల్లవారి లేస్తే ఇడి, సిబిఐ అంటూ హడావుడి చేసేవారు కన్నంలో దొంగలా దొరికిన అదానీ గ్రూపు అవినీతిని ఎందుకు విస్మరిస్తున్నట్టు? అదానీ గ్రూపు షేర్ల మాయాజాలం చేసినట్టు ఎన్నికల ముందు హిడెన్‌బర్గ్ నివేదిక వచ్చింది. దానిపై విచారణ జరిపించాలని ఎంతగా కోరినా, పార్లమెంటు స్తంభించిపోయినా మోడీ సర్కారులో చలనం రాలేదు. సుప్రీం కోర్టు కూడా 'సెబి'కి అప్పగించి వారి నివేదికతో సరిపెట్టింది. కానీ ఇప్పటికీ పూర్తి విచారణ జరిపి అన్నీ బయటపెట్టింది లేదు. ఈలోగా అన్నీ సర్దుబాటు చేసుకున్న అదానీ కంపెనీ వ్యాపారాలు వాటాల అమ్మకం మళ్లీ ఊపందుకున్నట్టు కథనాలు వచ్చాయంటే అంతా ఏలినవారి చలవే. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈమధ్య కాలంలో అదానీ ఆయన ప్రతినిధులు పర్యటించి పలు చర్చలు జరిపి కొత్తగా ఒప్పందాలు చేసుకున్నారు. గతంలో అదానీ అక్రమంగా రుణాలు సేకరించిందనీ, షేర్ల మాయాజాలం చేసిందనీ ఆరోపణలు వచ్చినపుడు కూడా ఇలాంటి వాదనలతోనూ సాంకేతిక సమర్థనలతోనూ సరిపెట్టారు. ఇప్పుడు ఈ వాదనలన్నీ కూడా అటే నడుస్తున్నట్టు కనిపిస్తుంది.

# యాస్పిరేషన్ పారా మీటర్ల నమోదులో జాగ్రత్తలు పాటించాలి

### నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యాన, సంక్షేమ, డిఆర్డీఏ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభరి అధికారి మాట్లాడుతూ నీతి ఆయోగ్ భూపాలపల్లి జిల్లాను యాస్పిరేషన్ జిల్లాగా ప్రకటించినట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పారా మీటర్ల నమోదులో వ్యత్యాసం రాకుండా పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. పారా మీటర్ల నమోదు ప్రాముఖ్యతను వివరించారు. అనుకున్న లక్ష్యాలను సాధించడానికి డేటా ఖచ్చితత్వం అవసరమని, అందుకు సంబంధిత అధికారులు నిర్లక్ష్యం లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వారి విభాగాలకు సంబంధించి జరుగుతున్న కార్యక్రమాలు, సమస్యలపై ప్రస్తావించారు. అదేవిధంగా, నీతి ఆయోగ్ నుండి అందే మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష ద్వారా జిల్లాలో వివిధ రంగాల్లో అభివృద్ధికి అవసరమైన ప్రాధాన్యతలను గుర్తించి, వాటి అమలుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటల సాగుపై రైతులకు అవగహన కల్పించాలని సూచించారు. భూసార పరీక్షలు నిర్వహించి భూమికి అనుగుణంగా పంటల సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాల్లో క్రమం తప్పక బరువు చూస్తూ పిల్లల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. తీవ్ర, అతి తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాల్లో గర్భిణీలు ఆరోగ్య పరిరక్షణకు గ్రూప్ డిస్కస్ ను పెట్టాలని సూచించారు. గృహ సందర్శన ద్వారా నిరంతరం గర్భిణీల ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పిల్లల ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక ఫోకస్ చేయాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు అందించాలని తెలిపారు. నూరు శాతం అన్ని గ్రామ పంచాయతీల్లో అంతర్జాల సేవలను అందుబాటులోకి తేవాలని సూచించారు. 5 కిమి పరిధిలో బ్యాంక్ సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గణపురం మండలం లోని చెల్పూర్ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ను పరిశీలించారు. మిల్లెట్స్ తయారి విధానాన్ని పరిశీలించారు. మహిళా స్వయం సహాయక సంగ సభ్యులతో యూనిట్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంత ఖర్చు వస్తుంది, అలాగే లాభం ఎంత వస్తుందని అడిగి తెలుసుకున్నారు. మిల్లెట్స్ తో చేసిన ఆహారాన్ని తిని చాలాచాలా బావుందని అభినందించి మిల్లెట్స్ పాకెట్స్ కొనుగోలు చేశారు. వ్యాపారాభివృద్ధికి చర్యలు తీసుకో వాలని డిఆర్డీఏ కు సూచించారు. అనంతరం గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించా లని సూచించారు. నిర్వహణ బావుందని వైద్యాధికారులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబురావు, జిల్లా వైద్యాదికారి డా మధుసూదన్, డిఆర్డీఓ నరేష్, డీఈఓ రాజేందర్, సంక్షేమ అధికారి చిన్నయ్య, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, పశు సంవర్ధక శాఖ అధికారి కుమారస్వామి, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు మాస్టర్ ప్రణాళిక సిద్ధం చేయాలి

### – అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరంలో జరుగు సరస్వతి పుష్కరాలకు విచ్చేయు భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు మాస్టర్ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి పుష్కరాలు నిర్వహణపై దేవాదాయ, పంచాయతీ రాజ్, సమాచార, రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుష్కరాల సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సమస్యలు నివారించేందుకు అన్ని విభాగాల అధికారుల సమన్వయం కీలకమని స్పష్టం చేశారు. ఏర్పాట్లు సమాచారం భక్తులు సులభంగా తెలుసుకోవడానికి వీలుగా మ్యాపింగ్ తయారు చేయాలని సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఎప్పటి కపుడు వ్యర్థాలు తొలగింపుకు ప్రత్యేకంగా పారిశుద్ధ్య సిబ్బందిని, ట్రాక్టర్లు ఏర్పాటు చేయాలని డిపిఓకు సూచించారు. త్రాగునీరు, మరుగుదొడ్ల గుర్తించడానికి వీలుగా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి నిల్వలు, శౌచాలయాలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లుపై ఇచ్చిన నివేదిక ఆధారంగా పరిశీలన చేసి మార్పులు, చేర్పులు ఉంటే మళ్ళీ ఇవ్వాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా ఎలాంటి విద్యుత్ అంతరాయం రాకుండా పుష్కర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో ఆటకం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సరస్వతి పుష్కరాల ప్రాధాన్యాన్ని భక్తులకు తెలియజేయడానికి సమాచార శాఖ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. రవాణా శాఖ ప్రత్యేక బస్సులు నిర్వహించి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేపట్టాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పుష్కరాలను విజయవంతంగా నిర్వహించగలమని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, డిపిఆర్ఓ శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, పిఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, దేవాలయ ఈ ఓ మారుతి, మహదేవ పూర్ తహసిల్దారు, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# సదరం స్లాట్ ల కోసం మీ సేవా సెంటర్ లలో బుక్ చేసుకోవాలి

### – జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు

మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): జనవరి-2025 మాసంలో జరిగే సదరం క్యాంపుల గురించి రేపు అనగా 31.12.2024 నాడు మద్యాహ్నం 12:00 గంటలకు అన్ని మీ సేవ సెంటర్లలో స్లాట్లు ప్రారంభమగును.కావున సంబంధిత వారు స్లాట్ బుక్ చేసుకొని వారికి వచ్చిన తేదీన సదరం క్యాంపు జరిగే గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ లో హాజరు కాగలరని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# మెప్మా ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు



హనుమకొండ, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం స్టాల్ ను ఏర్పాటు చేశారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల ప్రతినిధులు తయారు చేసిన కాటన్ దుస్తులు, పచ్చళ్ళు, కాటన్ బ్యాగులు విక్రయించేందుకు ఏర్పాటు చేసిన స్టాల్ ను డీఆర్వో వై. వి. గణేష్, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు రజిత రాణి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీల్లో 24 నుంచే ఆన్లైన్ తరగతులు

### మహిళా కానిస్టేబుల్తో రాత్రి పూట భద్రత
### జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి





మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): కేజీబీవీల్లో 24 నుంచే ఆన్లైన్ తరగతులు ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డ్స్ లో నిర్వహిస్తున్నాం అని అదేవిధంగా మహిళా కానిస్టేబుల్తో రాత్రి పూట భద్రత కల్పిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం సమగ్ర శిక్ష, కేజీబీవీ ఉద్యోగులు గత 20 రోజులుగా ఆందోళన చేస్తున్న నేపథ్యంలో శుక్ర వారం నుంచి జిల్లాలోని కేజీబీవీలలో రాత్రి పూట మహిళా కానిస్టేబుల్తో భద్రతను ఏర్పాటు చేశామని డీఈవో ఏ రవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ డైరెక్టరేట్ నుంచి విద్యార్థులకు ఆన్లైన్ క్లాసులు ప్రారంభిస్తున్నట్లు దీనికి సంబందించి శుక్రవారం జిల్లాలోని 15 కేజీబీవీలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. పరీక్షలు దగ్గరపడుతున్న నేపథ్యంలో విద్యార్థులు నష్టపోకుండా ఆన్లైన్ తరగతులు ఏర్పాటు చేసిందని, విద్యార్థులు కేజీబీవీ లలో ఏర్పాటు చేసిన ఇంటర్నెట్తో డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. 6 నుంచి 12వ తరగతి విద్యార్థులం దరికి డిజిటల్ క్లాసులు నడుస్తాయని వివరిం చారు. జిల్లాలో 15 కేజీబీవీలు ఉన్నాయి. వీటిలో విధులు నిర్వర్తిస్తున్న బోధన, బోధ నేతర సిబ్బంది 20 రోజులుగా సమ్మె చేస్తున్న విషయం విదితమే. తద్వారా చాలావరకు బోధన కుంటుపడుతుందని ముందుగానే ఊహించి విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా శిక్షణ తరగతులను అందిస్తున్నారు. అదేవిధంగా 29వ తేదీ నుండి అన్ని కేజీబీవీ లలో నేరుగా రిసోర్స్ పర్సన్స్ ద్వారా మరియు బిఈడి విద్యార్థుల ద్వారా కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించడం జరుగుతుంది తెలిపారు. వంట మనుషులు కూడా సమ్మెలో పాల్గొంటే బాలికలకు భోజనం, అల్పాహారం అందించటం కష్టమవుతుందని అంచనా వేస్తున్నారు. అవ సరమైతే సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని వంట మను షులను రప్పించి వంటలు చేయించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షల సమయం సమీపిస్తుండటంతో ప్రధానంగా పదోతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులు అసౌకర్యం కలగకుండా అన్ని కేజీబీవీల్లో రెండు రోజుల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి, ఆన్లైన్ పాఠాల కోసం ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.. విద్యార్థులు నష్టపోకుండా ఎంఈఓ లు ,జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ క్వాలిటీ కోఆర్డినేటర్, డీఎస్ఓ అప్పారావు నిరంతరం కృషి చేస్తున్నారు.

# మురికి నీరు నిలువ ఉండడంపై ప్రజావాణిలో ఫిర్యాదు..



కంఠేశ్వర్: నిజామాబాద్ నగరంలోని 10వ వార్డు నాగారానికి సంబంధించిన టైలర్స్ కాలనీ లో మురికి నరు సరఫరా లేక ఎక్కడికి అక్కడ నిలువ ఉండడం వల్ల అక్కడే ఉంటున్న దాదాపు 50 కుటుంబాలు అనారోగ్యం పాలు అవుతూ ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో అసిస్టెంట్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని ప్రజావాణిలో అందించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. ఈ సమస్యపై వార్డు కౌన్సిలర్లకు, మున్సిపల్ అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేల దృష్టికి గతంలో చాలా సార్లు తీసుకువెళ్లినట్టు స్థానికులు చెబుతున్నారు. అలాగే మంచినీటి కొరత ఉండడం వల్ల బోరు ఉన్న వాళ్ళ ఇంటికి వెళ్లి నీరు తీసుకురావాల్సిన పరిస్థితి కాబట్టి మున్సిపల్ అధికారులు టైలర్స్ కాలనీ పై ప్రత్యేక దృష్టి పెట్టి అక్కడ ప్రజల్ని ఈ సమస్యల నుంచి విముక్తి కలిగిస్తారని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. లేదంటే ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు లత, రేఖ, సుగుణ, లక్ష్మి, కవిత, జ్యోతి, దేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు సర్వే వేగవంతంగా పూర్తి చేయాలి

### ఎంపీడీవో సద్గుణ



పెద్దమందడి, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన ఇంద్రమ్మ ఇండ్లను సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో సద్గుణ అన్నారు సోమవారము మండల పరిధిలోని మణిగిల్ల గ్రామంలో ఇందిరమ్మ ఇంటింటి సర్వేను ఎంపీడీవో సద్గుణ పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపీడీవో సద్గురులో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఇంద్రమ్మ ఇండ్లలో ఇంటింటి సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు వలస వెళ్లిన వాళ్లు కూడా గ్రామంలో కు వచ్చి ఇంద్రమ్మ ఇంటి సర్వేలో పాల్గొనాలని అన్నారు అధికారులకు సహకరించాలని వారు కోరారు ఇప్పటికే దాదాపు 60 శాతం ఇంద్రమ్మ ఇండ్లను సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు అధికారులు గ్రామాలలో ఇంద్రమ్మ ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు అన్నారు.

# గ్రామ పార్టీ అధ్యక్షుడు కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



ములుగు, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): సోమవారం ములుగు జిల్లాలోని కొత్తూరు గ్రామములో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తక్కల పెల్లి రామరావు గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న ములుగు మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ సమాచారం మేరకు జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణరావు మరియు మాజీ గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మరియు కాశిందేవిపేట గ్రామంలో ఉప్పుల సాంబశివరావు రఘుపతి గారి తండ్రి మరణించడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా కార్యకర్తలను కాపాడుకుంటామని మరియు కార్యకర్తలు అధైర్య పడకుండా ఉండాలని జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వినయ్ కుమార్ గారు. సర్పంచ్ వెంకటస్వామి. సీనియర్ నాయకులు వేల్పూరి సత్యనారాయణ రావు కా సిందేవిపేట మాజీ ఎంపీటీసీ స్వామి రావు. గడ్డం మీద భాస్కర్ బైకానీ ఓదెలు. ముడతనపల్లి మోహన్. శానికొమ్ము ఆదిరెడ్డి.నెరల్ల శంకర్.కవ్వ%శీ%పెల్లి బాబు. భూక్యా అమర్ సింగ్.రాజా హెస్సెన్.లి యకత్ అలి.అంకుస్.సర్పంచ్ రవీందర్.భక్కిరెడ్డి.స్వామి రావు.శ్యామల్ నాయక్.రంజిత్.అప్పాజీ ఐలయ్య. సలేంద్రరావు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వచ్చిందిరా సాయన్న.. పంటలు ఎండు తున్నాయిరా నాగన్న

**పాటను విడుదల చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి**

**కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనపై గళమెత్తిన గాయకుడు: ఏరుపుల**



వనపర్తి జిల్లా, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): వనపర్తి మండలం రాజానగరం గ్రామానికి చెందిన ఏరుపుల. భరత్ యాదవ్ నేడు సాగుతున్న కాంగ్రెస్ అరాచక,ప్రజా వ్యతిరేక పాలనపై మరియు రైతులు పడుతున్న గోసపై స్పందించి కాంగ్రెస్ వచ్చిందీరా సాయన్న.. పంటలు ఎండిపోతున్నాయిరా నాగన్న అంటూ పాటను స్వయంగా రచించి రాష్ట్ర మాదిగ దండోరా నాయకులు మీసాల రామన్న సంగీత దర్శకత్వంలో రూపొందించారు. ఇట్టి పాటను మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కవులు, కళాకారులు, మేధావులు నేడు కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక పాలనపై,ప్రజా నిర్బంధాలపైన స్పందించాలని పిలుపునిచ్చారు. భరత్ యాదవ్ ప్రజల కష్టాలను కండ్లకు కట్టినట్లు పాడుతూ మంచి పాట రూపొందించారని అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మీసాల.రామన్న,గంధం.నాగరాజు, పి.కురుమూర్తి యాదవ్, వాకిటి శ్రీధర్, పి.రమేష్ గౌడ్, కె.మాణిక్యం, బండారు కృష్ణ, నాగన్న యాదవ్, స్టార్ రహీమ్, గులాం ఖాదర్ ఖాన్, రవిప్రకాష్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, జంగమాయపల్లి. నాగేంద్రం, మాధవ్ రెడ్డి, ఇమ్రాన్, చిట్యాల రాము, డ్యానియల్, శివ, లక్ష్మణ్, గొర్ల.ప్రేమ్ కుమార్, రామస్వామి, బాబు నాయక్, సత్యనారాయణ చారి, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై స్పందించని కమిషనర్

**- అవినీతి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల**



హనుమకొండ, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ వరంగల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, కట్టడాలపై చర్యలు తీసుకోవాలని అనేకసార్లు ఫిర్యాదు చేసిన స్పందించని, పట్టించుకోని కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని, అవినీతికి పాల్పడుతున్న అధికారులను గుర్తించి సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ కార్యాలయంలో అవినీతి అధికారుల తొలగించాలని, కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తున్న ప్రజా సంఘాల నాయకులపై అమానుషంగా ప్రవర్తిస్తున్న కమిషనర్ పై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని, ప్రశ్నించే హక్కును రాజ్యాంగం కల్పిస్తే దానికి విరుద్ధంగా కమీషనర్ వ్యవహరిస్తుందని, ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ పై అనేక ఫిర్యాదులు వచ్చిన అవి పెండింగ్ లోనే ఉంటున్నాయని, విచారణ చేయాల్సిన అధికారులే స్పందించకపోవ డంలో అనేక అనుమానాలు వస్తున్నాయి. మీడియాలో అక్రమ నిర్మాణా లపై కథనాలు వస్తున్నా స్పందించక పోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రేపు జరిగే సర్వసభ్య సమావేశంలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు , ఫిర్యాదుదారుల పట్ల అనుచిత వాక్యాలు చేస్తున్న కమిషనర్ ను నిలదీయాలని ప్రజా ప్రతినిధులకు ప్రజాసంఘాల తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, సహాయ కార్యదర్శి ఓ, చిరంజీవి, నాయకులు సతీష్, రాజు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

**- పాలకీడు ఎస్ఐ లక్ష్మీ నరసయ్య**



సూర్యాపేట, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా పాలకీడు మండల ఎస్ఐ లక్ష్మినర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి బండి నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. రోడ్లపై కేక్ కటింగ్, మద్యం సేవించి అల్లర్లకు పాల్పడడం వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. రోడ్లు, బహిరంగ ప్రదేశాలలో డీజేలు, సౌండ్ సిస్టంలు వినియోగిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. పోలీసు శాఖ తరుపున పౌరులందరికి, ముందస్తు నూతన సంవత్సర హార్దిక శు భాకాంక్షలు తెలుపుతూ న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసుల సూచనలు పాటించాలని నూతన సంవత్సర వేడుకలు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలను కోరారు.

# ప్రజావాణి కి 50 దరఖాస్తులు





**- ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు వారంలోగా పరిష్కారం కావాలి**

**- అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు**

ములుగు జిల్లా, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు వారంలోగా పరిష్కారం కావాలని అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 50 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు.అట్టి అర్జీలను వెంటనే పరిశీలించి సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారు లను వారు ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమం లో 50 దరఖాస్తులు రాగా రెవిన్యూ శాఖలో 13, గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్లు 03, జిల్లా ఉపాధి కల్పన అధికారి 03, ఇతరములు 24 దరఖాస్తులు వచ్చినవని వారు తెలిపారు. ప్రజావాణికి జిల్లా అధికారు లు తప్పక హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్ సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1కోటి 63 లక్షల మంజూరు

**- ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**



వనపర్తి జిల్లా, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి. కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించిన విద్యుత్ ఉప కేంద్రాన్ని వెంటనే మంజూరు చేయాలని కోరుతూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సమర్పించిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు స్పందించి ఉపకేంద్ర నిర్మాణానికి సంబంధించి రూ 1 కోటి 63 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ ప్రభుత్వం GO RT NO 345" ప్రకారం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల వనపర్తి శాసనసభ్యులు గౌరవ తూడి మేఘారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణంతో కర్నే తాండ లిఫ్ట్ ప్రారంభమవుతుందని దాంతో ఖిల్లా ఘనపూర్ లోని జంగమ్మయాపల్లి, దొంతికుంటా తండా కర్నె,తండా షాపుర్, మామిడామాడా, లట్టుపల్లి లోని 6 తాండలకి 4400 ఎకరాలు ఆయకట్టుకు సాగునీరు అందజేయవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ఉపకేంద్ర నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేయడానికి కృషిచేసిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహకి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుకి, పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవికి, ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# యూనియన్ బ్యాంకు లో దొంగలు హల్చల్



ఆత్మకూర్, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత యూనియన్ బ్యాంక్ లో అర్ధరాత్రి దొంగల హల్చల్ బ్యాంకు లాకర్ తెరిచేందుకు ప్రయత్నించిన దొంగల విఫలయత్నం వెనుదిరిగిన దొంగలు, సిసి ఫుటేజ్ హార్డ్ డిస్క్ మాత్రం తీసుకెళ్లిన దుండగులు, సీసీ ఫుటేజ్ హార్డ్ డిస్క్ తీసుకెళ్లడంతో ఎలాంటి ఆధారాలు లేవని, బ్యాంకు మేనేజర్ శివశంకర్ తెలిపారు, బ్యాంకులో ఎలాంటి పత్రాలు గాని, నగదు గాని, బంగారు ఆభరణాలు గాని, చోరీ జరగలేదని, మేనేజర్ తెలిపారు, జిల్లా బ్యాంక్ అధికారులకు, పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చామని మేనేజర్ తెలిపారు. లాకర్ లో సొమ్ము డబ్బులు ఉండడంతో ఊపిరి పిల్చుకున్న అధికారులు వేలిముద్రలు సేకరించిన క్లూ టీం, జాగిలాలతో సమాచారం సేకరిస్తున్న పోలీసులు యూనియన్ బ్యాంకు రాత్రి గుర్తుతెలియని దుండగులు బ్యాంకు వెనుక బాగాన ఉన్న కిటికీని తొలగించి బ్యాంకులోకి చొరబడి బ్యాంకులో ఉన్న సీసీ కెమెరా వైర్లను కత్తిరించి, బ్యాంకులో ఉన్న లాకర్ రూమ్ ని ఓపెన్ చేయడానికి అన్ని విధాలుగా ప్రయత్నించి, ప్రయత్నం విఫలం కావడంతో తిరిగి వెళ్ళిపోయిన దుండగులు, వరుసగా రెండు రోజులు సెలవు రావడంతో సోమవారం ఉదయం బ్యాంకు ఓపెన్ చేసి చూడగా సీసీ కెమెరా కేబుల్స్ కత్తిరించి ఉండటంతో, అనుమానం వచ్చిన మేనేజర్, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, పోలీసులు బ్యాంకుకు చేరుకొని, ఉన్నత అధికారులకు సమాచారంతో, జిల్లా బ్యాంక్ అధికారులు, బ్యాంకు వద్దకు చేరుకొని, విచారణ చేపట్టే చేపట్టారు, వనపర్తి డిఎస్పి సంఘటన స్థలానికి చేరుకొని క్లూ టీం, జాగిలాలతో సమాచారాన్ని సేకరిస్తున్నారు, ఉన్నత అధికారులు సహాయంతో బ్యాంకు మేనేజర్ బ్యాంకులో ఎలాంటి నగదు కానీ, సొమ్ము కానీ పోలేదని, సమాచారం, బ్యాంకులో ఎలాంటి నగదు, బంగారం పోకపోవడంతో ఊపిరి పీల్చుకున్న ఖాతాదారులు





# వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ తుది ఓటరు జాబితా ప్రచురణ

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ తుది ఓటరు జాబితాను ప్రచురించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబితాను రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మండల విద్యాధికారి కార్యాలయాలు, జిల్లా విద్యాధికారి కార్యాలయం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం, అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ స్టేషన్ల వద్ద పరిశీలన కోసం అందుబాటులో ఉంచామని వివరించారు. జిల్లాలో నమోదైన ఉపాధ్యాయులు తమ వివరాలను సరిచూసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**- అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శిలుగా కొప్పు రామకృష్ణ,భార్గవ్ సైదులు**



సూర్యాపేట, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికను సోమవారం మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమక్షంలో నిర్వహించారు. ఇట్టి కమిటీలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కొప్పు రామకృష్ణ (సూర్య దినపత్రిక), ప్రధాన కార్యదర్శిగా వూట్కూరి భార్గవ్ సైదులు (పృధ్వి పత్రిక) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా కొప్పు సోమేశ్వర్ (కిరణాలు), సుంకర క్రాంతికుమార్ లు నియమితులు అవ్వగా క్లబ్ కోశాధికారిగా కంభం సీతారాం రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఇంజమూరి రాజేష్ (తెలంగాణం), సంక బుడ్డి సురేష్(ప్రజా సంగ్రామం), సహాయ కార్యదర్శులుగా మిడిసిన మెట్ల సతీష్ (తీన్మార్), కూరపాటి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికయిన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సభ్యులందరికి అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకెళ్తూ పరిస్కారం దిశగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పత్రిక విలేకరులు జానకిరామ్, హిందూజ, సైదులు, ఆర్ సైదులు , శ్రీనివాస్, పుల్లారావు, విజయ్ కుమార్, లూకాస్, శివ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని అధికారులతో సమీక్షించిన కలెక్టర్**



వరంగల్ జిల్లా, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో పలు సమస్యలపై స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి ప్రజల నుండి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై (122) అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించి ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ఆయా సమస్యలను మానవతా దృక్పథంతో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నేటి ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 36, జిల్లా పరిషత్ 18, కలెక్టరేట్ 10, జి డబ్ల్యు ఎం సి-8, డి ఆర్ డి ఓ-6, జిల్లా పంచాయతీ అధికారి -8, విద్యాశాఖ -6, లీడ్ బ్యాంక్ మేనేజర్-5, వైద్య ఆరోగ్య శాఖ-5, పోలీస్ శాఖ-4,ఇతర సమస్యలపై 16 దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రగతి పై సమీక్షించిన కలెక్టర్ ప్రజావాణి అనంతరం ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఇప్పటివరకు సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన వివరాల గురించి అధికారులతో తెలుసుకున్నారు. వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తక్కువగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదులో వెనుకంజలో ఉన్న మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని గ్రామస్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. పీఎం ఆవాస్ యాప్‌లో సర్వేయర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిఆర్ఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిల్లా అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్**



జనగామ జిల్లా, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్నలతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జనగామ మండల కేంద్రంలోని వీవర్స్ కాలనీకి చెందిన ఎన్. ప్రమీల, ప్రజాపాలన (ఇందిరమ్మ ఇల్లు) లో తన పేరును చేర్చి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకున్నారు. చౌడూరు గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన ఇనుముల నర్సయ్య, రెవెన్యూ శాఖకు సంబంధించి తమ నాన్న సాధా బైనామా ద్వారా కొనుగోలు చేసిన 1-00 గుంటల భూమిని తన పేరు మీదకు మార్చి, ధరణిలో ఎక్కించి, ఆన్లైన్ లో నమోదు చేసి, పాసు బుక్ ఇప్పించుట కోసం దరఖాస్తు చేసియున్నారు. వెంకటాద్రిపేట గ్రామం, చిల్పూర్ మండలానికి చెందిన ఆవుల వెంకటయ్య, తన రెండున్నర ఎకరాల భూమికి పాస్ బుక్ మంజూరుకు అర్జీ ద్వారా కోరారు. జనగామ జిల్లా కేంద్రంలోని శివాలయం వీధికి చెందిన చందా లక్ష్మణ్ రావు, స్టేషన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న తన ఇంటిని అనుమతి లేకుండా రికార్డులో ఇంటి పేరు మార్చిన దాని గురించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. రామచంద్రాపురం గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన కె. నానాజీ, తన రెండు గుంటల భూమిలో ఇంటిని నిర్మించుకున్న క్రమంలో ఇంటి నంబర్ ఇవ్వకపోవడం గురించి అర్జీ చేశారు. ఇలా తదితర సమస్యలపై నేడు (69) దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, సూచనలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అదే విధంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ అధికారులందరూ మండల ప్రత్యేక అధికారులుగా ఉన్నారని, ఈ మేరకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే 80 శాతం పూర్తయిందని తెలిపారు. మిగిలిన దరఖాస్తుల సర్వే ప్రక్రియను నిత్యం పర్యవేక్షిస్తూ, సర్వేయర్ లకు దరఖాస్తులను లక్ష్యాల వారీగా కేటాయించి, వేగవంతం చేసి, త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిఆర్‌డిఓ వసంత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డిడబ్ల్యుఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, ఇతర వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హనుమాన్ బస్తీకి చెందిన రాజుల సరోజిని భర్త రాజుల వెంకటేశ్వర్లు తన భర్త గుండె నొప్పితో చనిపోయారని సొంత ఇల్లు లేక కిరాయి ఇంటిలో ఉంటూ కిరాయి కట్టలేక కుటుంబం గడవడం కష్టంగా మారిందని పెన్షన్ కూడా రావడం లేదని తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని చేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యల నిమిత్తం హౌసింగ్ డిపార్ట్మెంట్ కు ఎండార్స్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గాజులరాజాం బస్తి కి చెందిన మహేష్ శంకర్ తండ్రి వీరయ్య కూలి పని చేసుకుని జీవిస్తున్నానని చాలీచాలని కూలీతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని తన భార్య చనిపోయిందని తనకు ప్రభుత్వం నుండి పెన్షన్ మంజూరు చేయించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం డి ఆర్ డి ఓ కు ఎండార్స్ చేశారు. చంద్రుగొండ మండలం తోకల గూడెం గ్రామానికి చెందిన బురుగు రామారావు తండ్రి పాపయ్య తాను ఉపాధ్యాయ వృత్తికి సంబంధించి బిఈడి కోర్సు పూర్తి చేసి దీనికి సంబంధించిన ప్రిపరేషన్ లో ఉన్నానని ఆర్థిక ఇబ్బందుల వలన నేను ఏదైనా ఉపాధిని పొందాలనుకుంటున్నానని అందుకొరకు మా యొక్క చంద్రుగొండ మండల పరిధిలో గల విద్యా సంస్థల్లో ఏదైనా ఉపాధిని కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన అధికారికి ఎండార్స్ చేశారు. మణుగూరుకు చెందిన మాదాసు రిషిత తండ్రి అబ్రహం నేను పదో తరగతి వరకు చదివి ఉన్నానని తన చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో తనకంటూ ఎవరూ లేక ఒంటరిగా జీవనం సాగిస్తూ చాలా దీనమైన పరిస్థితిలో ఉన్నానని తన పరిస్థితిని ఆలోచించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురుకులాల్లో హాస్టల్లో ఖాళీగా ఉన్న కుక్/ వాచ్మెన్ పోస్టులలో ఏదైనా ఒకటి ఇప్పించగలరని ఆర్ సి ఓ కి ఎండార్స్ చేశారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో పశువులు విచ్చలవిడిగా రోడ్లమీద మరియు పంట పొలాల్లో పంటను నాశనం చేస్తున్నాయని, రహదారులు వెంట వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారని, కావున మున్సిపాలిటీ పరిధిలో బందెల దొడ్డి నిర్వహణ చేపట్టాల్సిందిగా స్థానికులు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం మున్సిపల్ కమిషనర్ మణుగూరుకు ఎండార్స్ చేయడమైనది. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**



హనుమకొండ జిల్లా, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి రెవెన్యూ, తదితర సమస్యలు పరిష్కరించాలని విన్నవిస్తూ జిల్లా కలెక్టర్ కు ప్రజలు అర్జీలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజల నుండి వివిధ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ 140 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వై. వి. గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, డీఆర్డీవో మేన శ్రీను, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎగుమతి ఉత్పత్తులకు అన్ని వసతులు కల్పిస్తాం



హనుమకొండ జిల్లా, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): జిల్లా నుంచి ఎగుమతి చేసే ఉత్పత్తులను ఎక్కువ చేయటానికి అన్ని వసతులు కల్పిస్తామని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన జిల్లా ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ఎగుమతి చేసే ఉత్పత్తుల యొక్క పరిమాణాన్ని అయా ఎగుమతులు అసోసియేషన్ ద్వారా సేకరించి తెలియజేయాలని, సంబంధిత ఉప సంఘాలలో చర్చించి నివేదిక సమర్పించాలని అన్నారు. ముఖ్యంగా జిల్లా నుంచి బియ్యం, గ్రానైట్,మిరపకాయలు,టెక్స్టైల్ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయని అన్నారు. ఎగుమతి దారుల సమస్యలను తెలియ జేయాల్సిందిగా సూచించారు. ఎగుమతి చేయుటకు ఇంకనూ వీలున్న ఉత్పత్తుల వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించారు. ప్రతి, మిర్చి,ధాన్యము పండించే రైతులకు అవగాహన కల్పించి నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేయుటకు ప్రోత్సహించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఉపసంచాలకులు డి జి ఎఫ్ టి శైలజ హైదరాబాద్ నుంచి వర్చువల్గా ,ఎల్ డి యం శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రధర్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి**



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి సోమవారం ఉదయం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం ఆదేశాల్లో జారీ చేశారు. ఈ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నెల్లికుదురు మండలం, మదనతుర్తి గ్రామానికి చెందిన బి.రజిని కుమార్, తాను నిరుపేద కుటుంబానికి చెందిన వాడను అని ఏదైనా ఉపాధి అవకాశం కల్పించాల్సిందిగా దరఖాస్తు చేశారు. మహబూబాబాద్ పట్టణంకు చెందిన గాండ్ల ముత్తయ్య, తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. ఇనుగుర్తి మండలం, చిన్న ముప్పారం గ్రామానికి చెందిన దేవి, తనకు రుణమాఫీ వర్తింపచేయాలని దరఖాస్తు చేసుకున్నారు. మహబూబాబాద్ మండలం, రెడ్యాల గ్రామం కు చెందిన సిహెచ్ లింగం, ఉషాన్, లు గ్రామ పరిధిలో ఉన్న రైస్ మిల్లుల వ్యర్థాల వలన తమ వ్యవసాయ భూములలో వ్యవసాయం చేయడం కష్టంగా ఉందని చర్యలు తీసుకోవాల్సిందిగా దరఖాస్తు చేశారు. ఇలా వివిధ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా (104) దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఇఓ రవీందర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, సర్ నమస్తే డిహెచ్ఓ మరియన్న, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..



తుంగతుర్తి: సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని,లోన్ యాప్స్ ద్వారా అప్పు%8%. మీ ప్రాణాలకు ముప్పు అని తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతము అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని అవి: అధిక లాభాల కోసం ఆశపడి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టకండి ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోకండి,మీరు పెట్టుబడి పెట్టండి మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అదిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోసపూరితమైనదని గ్రహించండి. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి అది సైబర్ మోసం అని గ్రహించండి. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు. తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు.లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.కస్టమర్ కేర్ నెంబర్ను సంబంధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి సైబర్ నేరగాళ్లు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని సీఐ సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు,మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు. తెలియని నెంబర్ నుంచి వాట్సాప్ లో కానీ ఇంస్టాగ్రామ్ లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటో లను న్యూడ్ ఫోటో లుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తాము ,ఫోటోలు పంపిస్తాం ,యు ట్యూబ్ లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకం అని సీఐ శ్రీను నాయక్ తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని సీఐ తెలిపారు.

# మృతుని పార్థివాదేహానికి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఏటూరునాగారం, డిసెంబర్ 30 (తీన్మార్ న్యూస్): సోమవారం పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనమేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలంలోని రోహీర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జిమిడ రవి తాత గారైనా బెడిక లక్ష్మయ్య ఈ రోజున మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్థివాదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య,కందుకూరి రతన్, సోదారి పోషయ్య, జోడే నర్సయ్య, కొండగొర్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని మార్చే ఆయుధం పుస్తకం

**- భావ విప్లవానికి పునాది మనిషి ఆలోచన, మార్పునకు పుస్తకమే శ్రీకారం**

**- డిజిటల్ విప్లవం కమ్మేసినా పఠనం తగ్గలేదు : 37 వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ ముగింపు సభలో వక్తలు**



హైదరాబాద్: "కారల్ మార్క్స్ రాసిన కమ్యూనిష్టు మ్యానిఫెస్టో ప్రపంచ గతిని మార్చింది. పుస్తకం కొత్త ఆలోచనలకు, కొత్త దారులకు, మార్పుకు శ్రీకారం చుడుతుందని చరిత్ర నిరూపించింది. పుస్తకాలు చదివిన ఎంఎన్ రారు, అంబేద్కర్, గాంధీ, నెహ్రూ లాంటి వారు ప్రపంచంపై తమదైన ముద్ర వేశారు. తుపాకీ కన్నా పుస్తకం పదునైంది. పుస్తకాలు చదివితే సమాజాన్ని చదివినట్టే. ఫేస్ బుక్‌లు, వాట్సప్‌లు వదిలి పుస్తకాలను చదివేలా మనతో పాటు మన పిల్లల్ని తయారు చేయాలి. అప్పుడే మంచి సమాజం నిర్మితమవుతుంది" అని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈనెల19న కొలువుదీరిన హైదరాబాద్ బుక్‌ఫెయిర్ 37వ జాతీయ పుస్తక ప్రదర్శన ఆదివారం అట్టహాసంగా ముగిసింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి మాట్లాడుతూ "ఒకప్పుడు ప్రతి ఊర్లో గ్రంథాలయం ఉండేది. అందులో చదుకున్న వారు చాలా మంది పెద్ద పెద్ద స్థానాల్లో ఉన్నారు. పుస్తకం మనల్ని కొత్త ప్రపంచంలోకి తీసుకెళుతుంది. ప్రపంచంలో అనేక మార్పులకు పుస్తకాలే శ్రీకారం చుట్టాయి. చిన్నప్పుడు నేను చదివిన రైలు బండి నన్ను ప్రభావితం చేసిన పుస్తకం. ఓల్గా సే గంగా, ఫౌంటెన్ హెడ్, ఇన్ ఫిడిల్ తదితర పుస్తకాలు సమాజాన్ని తీవ్ర ప్రభావితం చేశాయి. లండన్ లైబ్రరీలో ఎక్కువ పుస్తకాలు చదివిన వారిలో ఒకరు కార్ల్ మార్క్స్ అయితే ఇంకొకరు అంబేద్కర్. అందుకే వారు ప్రపంచం మెచ్చే గొప్పవాళ్లయ్యారు. పుస్తకాలు చదవడంతో పాటు, పిల్లల్ని చదివించాలి" అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడుతూ "కంప్యూటర్లు, డిజిటల్ మాధ్యమాలు ఎన్ని వచ్చినా పుస్తకాల విలువ తగ్గలేదు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు పుస్తకాలు చదువుతుండటమే మార్పునకు సంకేతం. ప్రజలకు పుస్తకాలు అందుబాటు లోకి తేవాలని వట్టి కోట ఆళ్వారుస్వామి నెత్తి మీద మూటలా పెట్టుకొని ఊరూరా తిరిగి పాఠకులకు అందిం చారు. హైదరాబాద్‌ను ప్రభావితం చేసే ప్రదర్శనగా హైదరాబాద్ బుక్‌ఫెయిర్ నిలిచింది. ఇదే సాంప్ర దాయాన్ని భవిష్యత్‌లో కొనసాగిస్తూ మంచి పుస్తకాలను పాఠకులకు అందించాలి. హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌కు సొంత కార్యాలయం గురించి సీఎం కూడా సానుకూలంగా ఉన్నారు. త్వరలో అది కార్యరూపం దాలుస్తుందని భావిస్తున్నాను" అని కోదండరామ్ వ్యాఖ్యానించారు. ప్రముఖ పాత్రికేయులు రామ చంద్రమూర్తి మాట్లాడుతూ హైదరాబాద్ బుక్ ఫెయిర్ పాఠకులకు మరింత మంచి పుస్తకాలు అందిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన బుక్‌ఫెయిర్ అధ్యక్షులు కవి యాకుబ్ మాట్లాడుతూ గతానికి భిన్నంగా పుస్తకాల పండుగలో బాలోత్సవం, సాహితీ కార్యక్రమాలు, పుస్తక ఆవిష్కరణలు జరిగాయని పేర్కొన్నారు. బుక్‌ఫెయిర్ కార్యదర్శి ఆర్.శ్రీనివాస్(వాసు) మాట్లాడుతూ అంచ నాలకు భిన్నంగా ఈ ఏడాది దాదాపు 13 లక్షల మందికి హాజరయ్యారని అన్నారు. పుస్తకాలకు పెరుగుతున్న ఆదరణకు సందర్శకులు పెరగడమే నిదర్శనమని పేర్కొన్నారు. బుక్ ఫెయిర్‌కు సహకరించిన ప్రభుత్వం, కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, పాత్రికేయులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో బుక్ ఫెయిర్ ఉపాధ్యక్షులు బాల్‌రెడ్డి, శోభన్ బాబు, సంయుక్త కార్యదర్శి సురేష్, సూరి బాబు, కోశాధి కారి నారాయణ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కుమార్, ఎన్.కోటేశ్వర్‌రావు, శ్రీకాంత్, శ్రీనివాస్, స్వరాజ్ కుమార్, పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం కేటాయించాలి

**- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలో**

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**

**- నో డిటెన్షన్ పాలసీ రద్దు సరికాదు**




నల్లగొండ: ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం కేటాయించాలని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీగార్డెన్‌లో జరుగుతున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి జంగయ్య, చావ రవితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్య పటిష్టతపైనే ప్రధానంగా చర్చ జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక విద్యకు ఇచ్చే అరకొర నిధులు సరిపోవడం లేదని, విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం, కేంద్ర బడ్జెట్‌లో 5-6 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనం క్వాలిటీ పెంచాలని, మెనూ చార్జీలు పెంచాలని తీర్మానం చేసినట్టు చెప్పారు. బడికి సమాజాన్ని అనుసంధానం చేయాలని చర్చిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి జంగయ్య, చావ రవి మాట్లాడుతూ.. పాఠశాలలపై ప్రభుత్వం పర్యవేక్షణ పెరగాలని, అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠ్యంశాలనూ మరింత క్రియాశీలకంగా రూపొందించాలని తెలిపారు. విద్యా హక్కు చట్టంను పూర్తి స్థాయిలో అమలు చేసేలా నిధులు కేటాయించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నో డిటెన్షన్ పాలసీ రద్దు సరికాదని, గతంలో నో డిటెన్షన్ రద్దు అంశం తెరపైకి వస్తే మాజీ సీఎం కేసీఆర్ వ్యతిరేకించారని, ఇపుడు సీఎం రేవంత్‌రెడ్డి కూడా వ్యతిరేకించాలని కోరారు. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 8 లక్షలకు, సేవింగ్స్ మినహాయింపును రూ. 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వస్తు సేవలపై జీఎస్టీ పెంచుతూ పోతుందని, కానీ.. ఉద్యోగుల ఆదాయపు పన్ను మినహాయింపు మాత్రం పెంచడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల డీఏలు, పెండింగ్ బిల్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానంపై కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చి ఏడాదవుతున్నా చర్యలు లేవన్నారు. తక్షణమే సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరారు. విద్యారంగ సమస్యలపై, ప్రభుత్వ విధానాలపై పోరాటాలు రూపొందిస్తామని తెలిపారు. మహాసభల స్ఫూర్తితో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించుకునేందుకు కృషి చేస్తామన్నారు. విద్యా అంశం రాష్ట్ర జాబితాలో ఉండాలన్నదే తమ డిమాండ్ అని స్పష్టంచేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు, రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్‌రెడ్డి, కోశాధికారి లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్‌చారి, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రణవి చదువు కోసం కోమటిరెడ్డి ఆర్థిక సాయం



హైదరాబాద్: నిరుపేద అర్కిటెక్ట్ విద్యార్థిని ప్రణవి చొల్లేటి ఇటలీ విద్యకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఇటలీలోని ప్రఖ్యాత విద్యాసంస్థ పాలిటెన్సికో డిటోరినో (పాలిటో)లో అర్కిటెక్చర్ కన్‌స్ట్రక్షన్‌లో మాస్టర్స్‌లో సీటొచ్చింది. కానీ, ఆర్థికంగా తమ కుటుంబం అంత భరించే స్థితిలో లేదంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ప్రణవి తెలిపారు. మంత్రికి ఆమె ధన్యావాదాలు తెలిపారు.

కోమటిరెడ్డికి సీఎం అభినందనలు

రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అభినందించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం టెండర్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మంత్రికి సీఎం ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. మీ కృషి, మీ సహకారం, మీ సలహాతోనే ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పట్టాలెక్కిందని ముఖ్యమంత్రికి మంత్రి గుర్తు చేశారు. 2017లో ఆగిపోయిన ప్రాజెక్టు సీఎం అనితరసాధ్యమైన సహకారంతోనే సంవత్సరంలో సాధ్యమైందని వివరించారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు మంజూరీ చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం, మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రయివేట్ బస్సులో మాదకద్రవ్యాలు

**- ఆంధ్రా,తెలంగాణ సరిహద్దు చెక్‌పోస్టులో స్వాధీనం**

**- చాక్లెట్స్‌గా మార్చిన వైనం.. విచారిస్తున్న ఎక్సైజ్ పోలీసులు**



కోదాడ రూరల్: ప్రయివేట్ బస్సులో డ్రగ్స్ పట్టుబడిన ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం అంత ర్రాష్ట చెక్‌పోస్టు వద్ద కలకలం సృష్టించింది. నూతన సంవత్సరం సమీపిస్తున్న సందర్భంగా అబ్కారీ పోలీసులు ఆంధ్రా నుంచి మద్యం తెలంగాణలోకి రాకుండా రాష్ట్ర సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్నారు.దాంతో ప్రయివేటు బస్సులను చెక్ చేయడంతో మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనేశ్వర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ప్రయివేట్ బస్సు కొంత దూరం ప్రయాణించిన తర్వాత కొంత మంది పెట్రోల్ బంకు వద్ద బ్యాగ్‌లు, సంచులతో బస్సు ఎక్కారు. రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ మండలపరిధిలోని రామాపురం క్రాస్‌రోడ్ చెక్‌పోస్టు వద్దకు రాగానే అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ పోలీసులు, ఇతర సిబ్బంది వాహనాన్ని తనిఖీ చేశారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన 25 ప్యాకెట్లలో వెయ్యి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిని పరిశీలించగా గంజాయి చాక్లెట్లుగా గుర్తించారు. బస్సును, బస్సులో అనుమానాస్పదంగా ఉన్న ఆరుగురు ప్రయాణికులను ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు. బస్సులో ఉన్న మాదకద్రవ్యా లకు సంబంధించిన బ్యాగు తమది కాదని ప్రయాణికులు తెలపడంతో ప్రయాణికుల్ని, బస్సు డ్రైవర్‌ను అబ్కారీ పోలీసులు విచారిస్తున్నారు. గంజాయి చాక్లెట్లను హైదరాబాద్ తరలిస్తున్నట్టుగా విచారణలో తేలిం ది.పట్టుబడిన చాక్లెట్‌ప్యాకెట్ విలువను అంచనా వేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# ఆశాల బస్సుజాతాకు అడుగడుగునా ఘన స్వాగతం

**- ఫిబ్రవరిలో జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో.. రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి**

**- పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి: ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి జయలక్ష్మి**

**- హనుమకొండ జిల్లాకు చేరుకున్న బస్సుజాత**




వరంగల్: ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం 18 వేల రూపాయల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, తదితర సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు పి జయలక్ష్మి డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 15న ప్రారంభమైన రాష్ట్ర బస్సు జాత ఆదివారం హనుమకొండ జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా హనుమకొండలోని వేయిస్తంభాల గుడి నుంచి హనుమకొండ చౌరస్తా అశోక జంక్షన్ మీదుగా పబ్లిక్ గార్డెన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, ఆశాలకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విస్మరించిందని విమర్శించారు. పారితోషికం లేని అనేక పనులను ఆశలతో చేపిస్తున్నారని తెలిపారు. సబ్ సెంటర్స్ క్లీన్ చేయడం దగ్గర నుంచి డ్యూటీలు, బీపీ, షుగర్ టెస్టులు చేయడం, ఎన్సీడీ బుక్స్ రాయడం లాంటివి చేపిస్తున్నారని, ఇది సరైనది కాదన్నారు. సమస్యల పరిష్కారం కోసం బస్సు జాతా ముగింపు 31వ తేదీన హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాలో ఆశాలు పాల్గొని తమ గొంతు వినిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆశాల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆరోపించారు. కరోనాకాలంలో వారి శ్రమను గుర్తించి డబ్ల్యూహెచ్ఓ గ్లోబల్ లీడర్స్ అని ఆశాలకు అవార్డును ప్రకటించిందని గుర్తు చేశారు. ఎన్‌హెచ్ఆర్ఎం స్కీములకు బడ్జెట్ తగ్గిస్తూ కేంద్రం వాటా ఆశాలకు రూ. 3వేలు మాత్రమే పారితోషకాలు చెల్లిస్తుందని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశాలకు కనీస వేతనం నిర్ణయించడం లేదన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందని, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు లేకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బస్సు జాతా బృంద సభ్యులతో పాటు సీఐటీయూ నాయకులు రాగుల రమేష్, టి ఉప్పలయ్య, ముక్కెర రామస్వామి, బొట్ల చక్రపాణి, బి సంపత్, ఆశాల యూనియన్ నాయకులు కె.పద్మ, జె శ్వేత, చైతన్య, ఈ శోభ, శ్రీవాణి, పద్మ, పుత్తిలి రాజేశ్వరి రమ, నీరజ తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు టన్నుకు రూ.4 వేలు ఇవ్వాలి

**- చెరుకు రైతుల సమస్యలను పరిష్కరించాలి : తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్**




ఆత్మకూరు: చెరుకు టన్నుకు రూ. 4 వేలు ఇవ్వాలని, చెరుకు రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ డిమాండ్ చేశారు. తెలంగాణ చెరుకు రైతు సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని వర్తక సంఘం హాల్‌లో చెరుకు రైతులకు నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న 11 చెరకు ఫ్యాక్టరీల్లో 9మాత్రమే నడుస్తున్నాయన్నారు. చెరుకు రైతులకు టన్నుకు రూ. 4000 ధరతో పాటు రూ. 1000 బోనస్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ కింద 5600 ఎకరాల్లో రైతులు చెరుకు వేసుకుంటున్నారని తెలిపారు. కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ టన్నుకు రూ. 3366.80 ఇస్తున్నట్టు చెప్పారు. ఈ సంవత్సరం రైతులకు టన్నుకు రేటు పెంచకపోగా చెరుకు రైతుల దగ్గర ఒకరికి ఒకరు షూరిటీ తీసుకుంటున్నారని, దీనివల్ల ఒక రైతు పంట మధ్యలో నీరు లేక ఎండిపోయి నష్టం వస్తే, మరో రైతు వద్ద యజమాన్యం డబ్బులు రికవరీ చేస్తుందని తెలిపారు. ఇది సరైన పద్ధతి కాదని, రైతుల మధ్య గొడవలు పెట్టడానికే ఇలాంటివి ఉపయోగపడతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014లో రాష్ట్ర వ్యాప్తంగా 1.50కోట్ల ఎకరాల్లో చెరకు సాగు విస్తీర్ణం ఉండగా, ఈ సీజన్‌కి 30వేల సాగు విస్తీర్ణం తగ్గిందన్నారు. 2023-24లో 17,24,190 టన్నుల చెరకు 9 ఫ్యాక్టరీల్లో ప్రెస్సింగ్ అయిందని తెలిపారు. దీనికి 14 రోజుల్లో రైతులకు డబ్బులు ఇవ్వాల్సింది పోయి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా ఇవ్వకపోతే చెరుకు రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాడి సాధించుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీఎస్ గోపి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ జబ్బార్, జిల్లా అధ్యక్షులు డి.బాల్ రెడ్డి, జిల్లా కోశాధికారి బి. వెంకటేష్, నాయకులు ఎస్ రాజు, వెంకట్రాములు, ప్రసాద్ పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ మున్సిపాల్టీలో 1,024 ఇండ్ల నిర్మాణం పూర్తి



హైదరాబాద్: హుజూర్‌నగర్ మున్సిపాల్టీలోని సీతారామస్వామి గుట్ట వద్ద 1,024 ఇండ్లు ( 1 బీహెచ్‌కె) నిర్మాణం పూర్తయ్యాయి. 2013లో అప్పటి ప్రభుత్వం 2,160 ఇండ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించగా, అదే ఏడాది సెప్టెంబర్‌లో నిర్మాణ పనులను ప్రారంభించింది. ప్రస్తుత ప్రభుత్వం ఆ నిర్మాణాలను పూర్తి చేయాలని తిరిగి మంజూరునిచ్చింది. రూ. 74.80 కోట్లతో పనులు పూర్తి చేసేందుకు గౌరీ శంకర్ ఇన్ ఫ్రా బిల్డ్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్‌కు అప్పగించింది. నిర్మాణ పనులు మొదలు పెట్టి 1,024 ఇండ్లను పూర్తి చేయగా, మరో 832 ఇండ్లు పూర్తయ్యే దశలో ఉన్నాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. తాగునీరు, విద్యుత్, సివరేజ్ పనులు కూడా కొనసాగుతున్నాయి. మొత్తం 2,160 ఇండ్ల నిర్మాణం 2025 ఫిబ్రవరి చివరినాటికి పూర్తి చేసే లక్ష్యంతో పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం తెలంగాణ హౌజింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కాలనీని తనిఖీ చేశారు. ఇండ్ల నిర్మాణ ప్రగతిపై జిల్లా కలెక్టర్, మున్సిపాల్టీ కమిషనర్, ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఎంపికైన లబ్దిదారులకు ఆ ఇళ్లు కేటాయించేలా పనులు వేగవంతంగా చేయాలని మేనేజింగ్ డైరెక్టర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.

# తాడిచర్ల కళాశాలలో హార్ట్ ఫుల్ నెస్ కార్యక్రమం..



మల్హర్ రావు: మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం హార్ట్ ఫుల్ నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థుల మానసిక భయాన్ని తొలగించేందుకు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఏర్పాటుచేసిన మానసిక వికాస నిపుణుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో మానసిక వికాస నిపులైనటువంటి భూపాలపల్లి జిల్లా కోఆర్డినేటర్ రవీందర్ నోడల్ ఆఫీసర్ లక్ష్మణ్ హాజరై విద్యార్థులు పరీక్షల విషయంలో శారీరకంగా మానసికంగాఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఉండేందుకు ధ్యానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ దేవి,ఉపన్యాసకులు కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లీ బిడ్డలకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి

**- గర్భిణీలు బాలింతల వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి**

**- వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలు**

కరీంనగర్: మాత శిశు ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ సిబ్బంది సమయపాలన పాటిస్తూ తల్లీ బిడ్డలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చేవారి వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ఎంసీహెచ్ మాతా శిశు ఆరోగ్య కేంద్రం, ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలు కలియ తిరుగుతూ వసతులు పరిశీలించారు. ఆరోగ్యశ్రీ, గైనిక్ వార్డు, ఏఎన్ సీ–2, స్కానింగ్ రూమ్, టిఫా స్కానింగ్ రూమ్, ల్యాబ్, లేబర్ రూమ్, ఐసీయూ, ఆపరేషన్ థియేటర్, మెటర్నిటీ వార్డులు ఇంక్యుబేటర్ లో ఉండే చిన్నారుల ఎస్ఎన్ సీయూ బ్లాక్ ను సందర్శించారు. ఆయా విభాగాల రిజిస్టర్లు పరిశీలించి అందిస్తున్న వైద్య సేవలు, వార్డుల్లో ఉన్న గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల వివరాలు తెలుసుకున్నారు. ఎంసీపీ కార్డులో అన్ని వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నెలల వారీగా జరుగుతున్న స్కానింగ్ వివరాలు, ల్యాబ్ పరీక్షల వివరాలు కలెక్టర్ తెలుసుకున్నారు. మెటర్నిటీ వార్డులో బాలింతలతో మాట్లాడారు. వైద్యం మంచిగా అందుతుందా?. ఏవైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని సూచించారు. చిన్నారులను ఉంచే ఇంక్యుబేటర్ రూమ్ ఎస్ఎన్ సీ యూ బ్లాక్, వద్దకు వెళ్లి పలు వివరాలు తెలుసుకున్నారు. ప్రసవాల సంఖ్య పెంపునకు చర్యలు తీసుకోవాలన్నారు. హై రిస్క్ గర్భిణీలను కూడా జాయిన్ చేసుకోవాలని సూచించారు. తల్లీ బిడ్డ ఆరోగ్యం ముఖ్యమని.. వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. మరమ్మతులుంటే చేయించండి.మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని.. వెంటనే పరిష్కరిస్తానని సిబ్బందికి సూచించారు. ఏసీలు అన్నీ పనిచేసేలా చూడాలన్నారు. అవసరమైన మరమ్మత్తులు చేయించుకొని, వైద్య పరికరాలు సమకూర్చుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని ఇన్ చార్జి ఆర్ఎంవో నవీనకు చెప్పారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్, పల్మనాలజిస్ట్ నరేందర్, డాక్టర్లు జ్యోతి, సుహాసిని,సూపరింటేడెంట్ సరిత తదితరులు ఉన్నారు.

# 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం

**- త్వరలోనే 'హైడ్రా' ఎఫ్ఎం ఛానల్**

**కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన**

హైదరాబాద: 'హైడ్రా' ఏర్పడి దాదాపు 5 నెలలు దాటిందని.. ఇప్పటివరకూ 200 ఎకరాల చెరువు భూములు కబ్జా నుంచి రక్షించినట్లు కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 'హైడ్రా' వార్షిక నివేదికను ఆయన విడుదల చేశారు. హైడ్రా చర్యల వల్ల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లు, అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన పెరిగిందని అన్నారు. ఇకపై పబ్లిక్ ఫిర్యాదులే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. '5 నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. ఓఆర్ఆర్ వరకూ హైడ్రా పరిధి ఉంది. జీహెచ్ఎంసీ చట్టం కింద ప్రభుత్వం ప్రత్యేక అధికారులు ఇచ్చింది. 12 చెరువులు, 8 పార్కులను అన్యాక్రాంతం కాకుండా హైడ్రా రక్షించింది. 1,095 చెరువుల్లో వచ్చే ఏడాది ఎఫ్టీఎల్ నిర్ధారణ చేస్తాం. సాంకేతిక పరిజ్ఞానంతో చెరువులకు సరిహద్దులు, బఫర్ జోన్లను నిర్ణయిస్తున్నాం.' అని పేర్కొన్నారుఎఫ్టీఎల్ను పారదర్శకంగా చేయడం తమ బాధ్యతని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. 'ఎన్ఆర్ఎస్ఈతో సమన్వయం చేసుకుని శాటిలైట్ చిత్రాలు సేకరిస్తున్నాం. ఏరియల్ డ్రోన్ చిత్రాలు సైతం తీసుకుంటాం. శాటిలైట్ ఇమేజ్తో అత్యంత రెజల్యూషన్ ఉన్న డేటా తీసుకుంటున్నాం. ప్రభుత్వ భూములకు జియో ఫెన్సింగ్ చేసేందుకు చర్యలు చేపట్టాం. చెరువులకు సంబంధించి 2000 నుంచి 2024 వరకూ ఉన్న చిత్రాలు సేకరిస్తున్నాం. శాస్త్రీయమైన పద్ధతుల్లోనే ఎఫ్టీఎల్ నిర్ధారణ జరుగుతుంది. నాలాలపై కిర్లోస్కర్ కంపెనీ చేసిన స్టడీని తీసుకుంటున్నాం. ఇప్పటివరకూ హైడ్రాకు 5,800 వరకూ ఫిర్యాదులు అందాయి. అనధికారిక నిర్మాణాలకు సంబంధించి 27 పురపారక సంఘాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. శాటిలైట్ ఇమేజ్ల ద్వారా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్పై కూడా దృష్టి పెట్టాం.' అని రంగనాథ్ తెలిపారు.'హైడ్రా' అంటే కే?వలం కూల్చేందుకే అన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని.. ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు కాపాడడమే హైడ్రా ప్రధాన కర్తవ్యమని రంగనాథ్ స్పష్టం చేశారు. 'భూముల రక్షణతో పాటు వరద నివారణ చర్యలు సైతం చేపడతాం. హైడ్రాకు డాప్లర్ రాడార్ అమర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. ఇది ఉంటే కచ్చితమైన వాతావరణ అంచనాలు సేకరిస్తాం. హైడ్రా తరఫున ఒక ఎఫ్ఎం ఛానల్ త్వరలోనే పెట్టేందుకు ప్లాన్ చేస్తున్నాం. దాని ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారం తెలిపేందుకు వీలుంటుంది. హైడ్రా యాప్ను అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. 12 చెరువుల పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే 72 డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయి. వెదర్ డేటా విశ్లేషించేందుకు హైడ్రాలో ఒక టీం ఏర్పాటు చేస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయ విక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై కఠినంగానే వ్యవహరిస్తాం. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్టీఎల్లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు.

# జనవరి మొదటివారంలో పంచాయతీ రిజర్వేషన్లు ఖరారు

హైదరాబాద్: గ్రామ పంచాయతీ ఎన్నికలకు ముమ్మర కసరత్తు సంక్రాంతి తర్వాత షెడ్యూల్ విడుదల మూడు విడతల్లో ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక సమరం సర్పంచ్కు పింక్ కలర్, వార్డు సభ్యుడికి వైట్ కలర్ బ్యాలెట్లు 12,815 గ్రామ పంచాయతీలు 1.14లక్షల వార్డు సభ్యుల స్థానాలు. రాష్ట్రంలో వచ్చే ఏడాది నిర్వహించబోయే స్థానిక ఎన్నికలపై ప్రత్యేక ప్రభుత్వం దృష్టి సారించనుం ది. ముందు పంచాయతీ ఎన్నికలు, తర్వాత ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు, ఆ తర్వాత మున్సిపల్, నగర పాలక సంస్థల ఎన్నికలను వరుసగా నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఉన్న సాను కూలతను సొంతం చేసుకునేందుకు ఇప్పటికే స్థానిక ఎన్నికల కు సిద్ధమవుతోంది. ముందుగా పంచాయతీరాజ్ చట్ట సవరణకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేసిన ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల్లో తన హ వా చాటాలని కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. సర్పంచ్లు, ఎంపీపీ, జడ్పీ చైర్మ న్లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీకాలం ఇప్పటికే ముగిసింది. ముందు సర్పంచ్ ఎన్నికలు, ఆ తర్వా త ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అందుకనుగుణంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. స్థానిక ఎన్నికలకు జనవరి మొదటివారంలో రిజర్వేషన్ల ప్రక్రియ పూ ర్తి కానుండడంతో సంక్రాంతి తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్నట్టుగా తెలిసింది. మూడు విడతల్లో ఈ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భా విస్తున్నట్టుగా సమాచారం. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి కులగణనకు సంబంధించి పూర్తి నివేదిక అందిందని ఈ నేపథ్యంలోనే ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టుగా తెలిసింది. ఎన్నికల కమిషన్ కూడా దీనికి సంబంధించిన చర్యలకు సమాయత్తం అవుతున్నట్టుగా సమాచారం. ఈ సంవత్సరం ఫిబ్రవరి 1వ తేదీతో సర్పంచు ల పదవీ కాలం ముగియగా, జూలై 3వ తేదీన ఎం పిటిసి, జడ్పిటిసి సభ్యుల పదవీ కాలం ముగిసింది. ప్రజాప్రతి నిధుల స్థానంలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల కు అవసరమైన ఏర్పాట్లను ఎన్నికల సంఘం చేపడుతోంది. జనవరి 14వ తేదీన ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేస్తే, ఆ తర్వాత 21 రోజుల్లో ఫిబ్రవరి మొదటి వారంలో, ఎన్నికలు నిర్వహించే లా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టుగా సమాచారం. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి మండలానికి కనీసం ఐదు గ్రామ ఎంపిటిసి స్థానాలు, ఉండేలా అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

బ్యాలెట్ పేపర్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలు

గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతలు గా నిర్వహించాలని నిర్ణయించిన ఎన్నికల సంఘం ఆ ప్రకారం ఒక్కో జిల్లాలోని మండలాలకు మూడు విడతలుగా ఎన్నికలను నిర్వహించనున్నట్టుగా తెలిసింది. దీంతోపాటు ఈ స్థానిక సంస్థల ఎన్నికలను బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించాలని నిర్ణయించినట్టు సమాచారం. అందులో భాగం గా సర్పంచ్కు పింక్, వార్డు సభ్యుడికి వైట్ కలర్ బ్యాలట్ పేపర్ ఉపయోగించనున్నట్టుగా తెలిసింది.

# వసతి గృహంలో బాలిక నగ్న పూజలు

కరీంనగర్: పిల్లలకు చదువులు చెప్పాల్సిన విద్యాలయాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. ఇంతకాలం మందుబాబులు మాత్రమే పాఠశాలలు, కళాశాలల ఆవరణలో మద్యం సేవించేవారు. కానీ, ఇప్పుడు అందరూ ఉండగానే క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ గురుకుల పాఠశాలలకు ప్రసిద్ధి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. రాష్ట్రంలో 2 వేలకుపైగా గురుకులాలు ఏర్పాటు చేసింది. విద్యార్థులకు మంచి విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందిస్తోంది. దీంతో ఏటా గురుకుల పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. గురుకుల ప్రవేశ పరీక్షకు భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. అయితే గురుకుల పాఠశాల్లో కన్ని రోజులుగా దారుణాలు జరుగుతున్నాయి. ఫుడ్ పాయిజన్తో విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన పాఠశాలలో ఓ విద్యార్థిని మృతిచెందింది. రాష్ట్రవ్యాప్తంగా చాలా గురుకులాల్లో ఆహారం సరిగా ఉండడం లేదనే ఫిర్యాదులు ఉన్నాయి. మెస్ జార్జీలు పెంచిన తర్వాత కూడా నాణ్యమైన భోజనం పెట్టడం లేదు. రోజుకో గురుకులంలో విద్యార్థులు నిరసన తెలుపుతున్నారు. ఇలాంటి తరుణంలో ఓ గురుకులంలో ఏకంగా క్షుద్ర పూజలు చేయడం కలకలం రేపింది. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో గురుకుల పాఠశాలలో క్షుద్రపూజలు కలకలం రేపాయి. విద్యార్థులకు మాయమాటలు చెప్పి వారితోనే పూజలు చేయించడం సంచలనం రేపుతోంది.మూఢ నమ్మకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేవి విద్యాలయాలే. మూఢనమ్మకాలను చిన్నారుల మనసుల్లో నుంచి తొలగించాల్సిన బాధ్యత గురువులది. కానీ, అలాంటి గురువులు ఉండే విద్యాలయంలోనే క్షుద్ర పూజలు చేయడం ఇప్పుడు సంచలనం రేపుతోంది. వర్షాలు కురవని సమయంలో కప్పల పెళ్లి చేస్తే వర్షాలు కురుస్తాయని రైతుల నమ్ముతారు. అది ఒక నమ్మకం. కానీ, నగ్నంగా పూజలు చేస్తే కాసులు కురస్తాయి అని ఇప్పటికీ కొందరు నమ్ముతున్నారు. ఇదే విషయాన్ని మంథనిలోని గురుకుల విద్యార్థినికి చెప్పారు. నమ్మించారు ఇద్దరు వ్యక్తులు. పూజలు చేస్తున్న సమయంలో భయం వేయడంతో బాలిక పారిపోయి విషయం తల్లిదండ్రులకు చెప్పడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.మంథని పట్టణంలోని ఓ హాస్టల్ పనిచేసే మహిళా వంటమనిషి.. ఓ బాలికకు క్షుద్రపూజల గురించి తెలిపింది. నగ్నంగా పూజలు చేస్తే డబ్బులు బాగా వస్తాయని నమ్మించింది. డబ్బులు కూడా ఇస్తామని చెప్పడంతో వంట మనిషి మాటలు నమ్మిన బాలిక క్షుద్రపూజలకు సరే అని చెప్పింది. దీంతో వంటమనిషి ఈ తతంగానికి తెరలేపింది. నగ్న పూజలు చేస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుందని వారం క్రితం హాస్టర్ వర్కర్ కొందరు పూజలు చేసేవారిని సంప్రదించింది. దీంతో ఆందోళన చెందిన బాలిక హాస్టల్ నుంచి తప్పించుకుంది. బంధువుల ఇంటికి వెళ్లింది. వారం రోజులు అక్కడే ఉండిపోయింది. తల్లిదండ్రులు రావడంతో వారికి విషయం చెప్పింది. దీంతో బాలిక బంధవులు, తల్లిదండ్రులు హాస్టల్కు చేరుకుని వంటమనిషితో వాగ్వాదానికి దిగారు.హాస్టల్ వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారినట్లు సమాచారం అందుకున్న మంథని పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. చదువుకునే ఆడపిల్లలతో ఇలాంటి పనులు చేయించడంతో విషయం తెలుసుకున్న పోలీసులు వంట మనిషిని అదుపులోకి తీసుకున్నారు. చిన్నారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వేములవాడలో అడగడుగునా నిఘా వైఫల్యం

కరీంనగర్: వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తుంది. మొన్న రాజన్న కోడలు అక్రమంగా విక్రయానికి గురైన ఘటన మరిచిపోక ముందే ఆలయంలోని హుండీలో నగదు మాయం కలకలం సృష్టిస్తుంది. మరోవైపు మాంసాహారం ఆలయ ఆవరణలో పంపిణీ విమర్శలకు తావిస్తుంది.దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ లో వరుస ఘటనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యలు సాగుతుండడం సర్వత్రా విమర్శలకు తావిస్తుంది. నిత్యం వేలాది మంది భక్తులు సందర్శించే రాజన్న ఆలయంలో అధికారుల నిర్లక్ష్యం, నిఘా వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.గర్భాలయంలోని హుండీల నుంచి నగదు చోరీ అధికారుల నిర్లక్ష్యానికి, నిఘా వైఫల్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తుంది. వారంలో మూడు సార్లు హుండీల నుంచి మైనర్లు డబ్బులు తీసుకుపోతుంటే నిఘా కెమెరాలు, భద్రతా సిబ్బంది, హడావిడి చేసే ఆలయ అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మొక్కుబడి చర్యలతో చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తి భావంతో భక్తులు సమర్పించే కానుకలు చోరీకి గురికావడం, కోడెలు అక్రమంగా విక్రయించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ప్రస్తుతం హుండీలో నగదు ఎత్తుకెళ్లిన ఇద్దరు మైనర్లను పోలీసులు గుర్తించారు. అరెస్టు చేసి జువెనైల్ కు తరలించి చట్ట ప్రకారం చర్యలు చేపట్టారు. గతంలో పలువురు హుండీలలోని నగదు కాజేసి కటకటాలపాలైన ఘటనలు ఉన్నాయి. ఓవైపు కోడెల గోల నడుస్తుంటే, ప్రస్తుతం హుండీలోని నగదు మైనర్లు ఎత్తుకెళ్లడం అధికారుల నిర్లక్ష్యాన్ని తేటతెల్లం చేస్తుంది.మరోవైపు ఆలయ ఆవరణలో మాంసాహారం పంపిణీ వివాదాస్పదంగా మారింది. క్రిస్మస్ రోజున ఆలయ ఆవరణలో చికెన్ రైస్ ఎగ్ రైస్ గుర్తుతెలియని వ్యక్తులు పంపిణీ చేశారు. అన్యమత ప్రచారం అంటూ సర్వత్రా ఆందోళన వ్యక్తం కావడంతో అప్రమత్తమైన పోలీసులు, ఆలయ అధికారులు విచారణ చేపట్టారు. చివరకు చికెన్ రైస్ ఎగ్ రైస్ ఆలయ ఆవరణలో పంపిణీ చేయలేదని బయట పంపిణీ చేసిన దాన్ని నిత్యం అక్కడ అడుక్కునే నిరుపేద భక్తులు ఆలయ ఆవరణలోకి తీసుకొచ్చినట్లు స్పష్టం చేశారు. మరోసారి అలా జరగకుండా కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.ఆలయ అధికారులు, నిఘా వర్గాలు చేతులుకాలక ఆకులు పట్టుకున్నట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకుండా హుండీలో నగదు మాయంపై పోలీసులకు ఫిర్యాదు చేసి? ఆలయ ఆవరణలో మాంసాహారం పంపిణీతో శుద్ధిచేసి సంప్రోక్షణ నిర్వహించారు. ఇకనైనా అధికారులు మేల్కొని పకడ్బందీ చర్యలు చేపట్టాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. లేనిచో ఆందోళన చేపట్టక తప్పదని విశ్వహిందూ పరిషత్, బిజెపి నాయకులు హెచ్చరించారు.మరోవైపు గత నెలలో రైతుల పేరిట రాజన్న కోడెలు పొంది అక్రమంగా విక్రయించిన విషయంపై అధికారులు విచారణ చేపట్టారు. ఇప్పటికే వరంగల్ జిల్లాకు చెందిన ముగ్గురిని అరెస్టు చేసి అక్రమంగా కోడెలు పొందిన వారి నుంచి 26 కోడెలు స్వాధీనం చేసుకుని రాజన్న గోషాలకు తరలించారు.మరోవైపు ఏడాది కాలంగా రాజన్న కోడెలు 1975 పొందిన వారు రైతులా, రైతుల మసుగులో దళారులా అని తేల్చేందుకు సమగ్ర సర్వే చేపట్టారు. సర్వే కోసం 20 మందిని నియమించి తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాలకు, జిల్లాకు ఇద్దరు చొప్పున నియమించి సర్వే నిర్వహిస్తున్నారు. ఈ నెలాఖరులోగా సర్వే పూర్తి చేసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు నివేదిక సమర్పించనున్నారు. కలెక్టర్ సైతం రాజన్న గోశాలను సందర్శించి పశువుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆలయ అధికారులను, పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు.

# ఇందిరమ్మ ఇళ్ల డేటా ఎంట్రీ సమస్యకు పరిష్కారం..

కరీంనగర్: అవసరం మన ఆలోచనలకు పదును పెడుతుంది. ఆవిష్కరణలవైపు అడుగులు వేయిస్తుంది. సమస్యలకు పరిష్కార మార్గం వెతుకుతుంది. ప్రపంచంలో చాలా వరకు ఇలా ఆవిష్కృతమైనవే. : ఏదైనా ఆవిష్కరించాలి అంటే.. అందుకు సైంటిస్టే కానవసరం లేదు. అవసరం మన ఆలోచనలకు పదును పెడుతుంది. సమస్యకు పరిష్కారం కనుగొనే దిశగా ఆలోచింపజేస్తుంది. ఈ క్రమంలో ఆవిష్కరణలవైపు అడుగులు వేయిస్తుంది. సృష్టిలో కొన్ని సహజ సిద్ధంగా పరిష్కార మార్గాలు చూపితే.. చాలా సమస్యలకు మనిషే పరిష్కారం కనుగొన్నాడు. అందుకే ఆది మానవుల కాలం నుంచి ఆధునిక మానవు డిగా ఎదగగలిగాడు. ఇక నేటి తరం యువత సమస్యల పరిష్కారానికి అనేక మార్గాలు కనిపెడుతోంది. పిల్లలు కూడా తమ మెదడుకు పదును పెట్టి ఆవిష్కరణలు చేస్తున్నారు. చదువుకున్న జ్ఞానంతో కొత్త కొత్త ఆవిష్కరణలతో ప్రతిభ కనబరుస్తున్నారు. రెండేళ్ల క్రితం వేములవాడకు చెందిన బాలుడు ధాన్యం బస్తాల్లోకి ఎత్తే చిన్న పరికరం తయారు చేశాడు. దీంతో తన తండ్రి సమస్యకు పరిష్కారం కొనుగొ న్నాడు. ఇక ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడ పని తప్పించుకుందామని చూస్తారు. కరెంటు పోయినా, ఇంటర్నెట్ అవాంతరాలు ఏర్పడినా ఖాళీగా ఉంటారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నా మేం ఏం చేయాలని ఎదురు ప్రశ్నిస్తారు. అయితే అందరూ అలాగే ఉండాటారని కాదు. కొంత మంది తీరుతో అందరూ అపవాదు ఎదుర్కొంటున్నారు. అయితే తెలంగా ణలో ఓ పంచాయతీ కార్యదర్శి మాత్రం సాకులు చెప్పి తప్పించుకోకుండా సమస్యకు పరిష్కారం కనుగొని విధులు సక్రమంగా నిర్వహిస్తున్నాడు. మంథని మండలం ఉప్పట్ల పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్నారు. గ్రామంలో సెలఫోన్ సిగ్నల్ సక్రమంగా ఉండడం లేదు. దీంతో తరచూ అవాంతరాలు కలుగుతు న్నాయి. సర్వే ఆలస్యం అవుతోంది. దీంతో ఆయనకు వినూత్న ఆలోచన చేశాడు. ఎత్తయిన ప్రాంతంలో ఉంటే సిగ్నల్ సమస్య ఉండడం లేదని గుర్తించాడు. దీంతో తన సెల్ఫోన్ను కర్రకు కట్టి.. ఎత్తుగా ఉంచుతున్నాడు. దాని వైఫై ఆన్చేసి.. మరో సెల్ఫోన్లో ఇందిరమ్మ యాప్లో వివరాలు నమోదు చేస్తున్నాడు. దీంతో సర్వే పని చకచకా జరుగుతోంది. గ్రామంలో సర్వేకు 390 దరఖాస్తులు రాగా, పది రోజుల్లో 230 దరఖాస్తులు సర్వే చేశారు.

# 10 లక్షల విజిటర్స్ వీసాలు..

ముంబై: రికార్డు స్థాయిలో విజిటర్స్ వీసాలు సహా మొత్తం పది లక్షలకుపైగా వలసేతర వీసాలను భారతీయులకు జారీచేసినట్టు న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ప్రకటించింది. వరుసగా రెండో ఏడాది భారతీయులే టాప్లో నిలిచినట్టు పేర్కొంది. అలాగే, ఉన్నత విద్య కోసం తమ పౌరులను అమెరికాకు పంపిన దేశాల వరసలోనూ భారత్ మొదటి స్థానంలో నిలిచిందని తెలిపింది. ఈ ఏడాది 3,31,000 మంది విద్యార్థులను భారత్ పంపినట్టు పేర్కొంది. 2008/2009 తర్వాత ఈ స్థాయిలో విదేశీ విద్యార్థులు అమెరికాకు రావడం ఇదే మొదటిసారి.అంతేకాదు, వరుసగా రెండో ఏడాది అత్యధికంగా గ్రాడ్యుయేట్లను అమెరికాకు పంపిన ఘనతను కూడా భారత్ సొంతం చేసుకుంది. ప్రస్తుతం అమెరికాలో రెండు లక్షల మంది (19 శాతం) భారతీయ గ్రాడ్యుయేట్లు ఉన్నారు. విద్య తర్వాతి స్థానంలో పర్యాటకం, వ్యాపార అవసరాల కోసం భారతీయులు తమ దేశాన్ని సందర్శిస్తున్నారని అమెరికా కాన్సులెట్ తెలిపింది. గత నాలుగేళ్లలో అమెరికాకు వెళ్లే భారతీయ పర్యటకుల సంఖ్య ఐదు రెట్లు పెరిగి.. 20 లక్షలకు చేరిందని వెల్లడించింది. 2023లో 11 నెలలతో పోల్చితే.. ఈ ఏడాది అదే కాలానికి పెరుగుదల 26 శాతమని తెలిపింది.ఇప్పటికే అమెరికాలో భారత్కు చెందిన నాన్–ఇమ్మిగ్రెంట్ వీసాదారుల 50 లక్షల మంది ఉన్నారని, రోజూ ఈ వీసాలను వేలల్లో జారీ చేస్తున్నామని పేర్కొంది. ఇదే సమయంలో హెచ్–1బీ వీసా పునరుద్ధరణ పైలట్ విధానం మంచి ఫలితాలను ఇచ్చిందని అమెరికా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వీసాదారులు తమ దేశానికి వెళ్లకుండా అమెరికాలోనే రెన్యువల్ చేసుకునేలా ఈ విధానం తీసుకొచ్చారు. ఈ విధానంతో అత్యధికంగా అమెరికాకు ప్రత్యేక వృత్తి నిపుణులను అందిస్తున్న భారత్ ఎక్కువ లబ్ధి పొందనుంది.సాధారణంగా హెచ్–1బీ వీసాపై అమెరికా వెళ్లేవారు.. దాని గడువు ముగియగానే స్వదేశానికి వచ్చి స్టాంపింగ్ చేయించుకోవాల్సి ఉంటుంది. ప్రయోగాత్మకంగా చేపట్టిన కొత్త విధానం ప్రకారం.. ఇకపై అమెరికాలోనే వీసాలను రెన్యువల్ చేయించుకునే వెసులుబాటు కలగనుంది."భారతీయులకు 10 వలస వీసాలను జారీ చేశాం.. ఇది చట్టబద్ధమైన, నైపుణ్యం కలిగిన నిపుణుల వలసలను సులభతరం చేసింది... ఈ వీసాదారులు అమెరికాలో శాశ్వత నివాసితులు అయ్యారు.. ఇప్పటికే మా దేశంలో గణనీయంగా ఉన్న ప్రవాస భారతీయులకు వీరు అదనం' అని ఆ ప్రకటన పేర్కొంది.

# అన్నీరాష్ట్రాలకు మద్యం ఆదాయమే వనరు...

చెన్నై: దేశంలో పన్నుల వసూళ్లకు సంబంధించి ప్రభుత్వం చాలా జాగ్రత్తలు తీసుకుంటుంది. వీటిని వసూలు చేసేందుకు ప్రత్యేక నెట్ వర్క్ ఉంటుంది. తిండి దగ్గర్నుంచి రోడ్డు మీద నడవడం వరకు ప్రభుత్వానికి పన్నులు చెల్లించాల్సిందే. మద్యం సేవిస్తున్నప్పుడు కూడా తాగినందుకు పన్ను చెల్లించాలి. అవును, ప్రభుత్వాలు ఎక్సైజ్ పన్ను పేరుతో మద్యం అమ్మకాలపై పన్ను వసూలు చేస్తాయి. ఏ రాష్ట్ర ఆదాయంలోనైనా ఎక్కువ భాగం మద్యం అమ్మకాల ద్వారానే వస్తోందంటే ఆశ్చర్యపోక తప్పదు. మద్య నిషేధం వంటి నిర్ణయం తీసుకునే ముందు ఏ ప్రభుత్వమైనా 100 సార్లు ఆలోచించడానికి కారణం ఇదే. వాస్తవానికి రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో 15 నుంచి 30 శాతం మద్యం విక్రయాల ద్వారానే వస్తోంది.దేశంలోని కొన్ని రాష్ట్రాలు మినహా చాలా రాష్ట్రాలు మద్యం అమ్మకాలపై భారీగా పన్నులు వసూలు చేసి ఖజానా నింపుకుంటున్నాయి. మద్యంపై పన్ను ఎంతో తెలుసా? ఒక్క మద్యం బాటిల్ అమ్మడం ద్వారా ప్రభుత్వానికి ఎంత సంపాదిస్తున్నారో తెలుసా? ఈ రోజు ఈ కథనంలో తెలుసుకుందాం.ఏదైనా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మద్యం అమ్మకం ప్రధాన వనరు. గణాంకాలను పరిశీలిస్తే.. మద్యంపై ఎక్సైజ్ వసూళ్లలో గోవా, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు ముందున్నాయి. ఇక్కడ ఎక్సైజ్ వసూళ్లు చాలా ఎక్కువ. నివేదికల గురించి మాట్లాడుతూ, 2020–21లో ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం ద్వారా సుమారు రూ. 1 లక్ష 75 వేల కోట్లు ఆర్జించింది. ఈ విషయంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ముందంజలో ఉంది. 2022–23 ఆర్థిక సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ ఎక్సైజ్ సుంకం ద్వారా రూ. 41,250 కోట్ల ఆదాయాన్ని సేకరించింది.మద్యం అమ్మకంపై విధించే ఎక్సైజ్ సుంకం ద్వారా వచ్చే భారీ ఆదాయం గురించి మీరు ఖచ్చితంగా తెలుసుకోవాలి, ఒక వ్యక్తి మద్యం బాటిల్ కొంటే ప్రభుత్వానికి ఎంత డబ్బు వస్తుంది? అటువంటి సందర్భాలలో, ప్రతి రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు పన్నులను వసూలు చేస్తుంది. అందుకే కొన్ని రాష్ట్రాల్లో అదే మద్యం ఖరీదుగా ఉంటుంది, కొన్ని రాష్ట్రాల్లో తక్కువ ధరకే లభిస్తోంది. ఎక్సైజ్ సుంకం కాకుండా, మద్యంపై ప్రత్యేక సెస్, రవాణా రుసుము, లేబుల్, రిజిస్ట్రేషన్ మొదలైన ఛార్జీలు ఉన్నాయి.

ఒక వ్యక్తి రూ. 1000 విలువైన మద్యం బాటిల్ను కొనుగోలు చేశాడనుకుందాం.. అందులో 35 నుండి 50 శాతం వరకు పన్ను కింద చెల్లించాల్సి ఉంటుంది. అంటే రూ.1000 విలువైన మద్యం బాటిల్ కొంటే రూ.350 నుంచి రూ.500 ప్రభుత్వ ఖజానాకు చేరుతుంది.

# అదే పనిగా స్లెడ్జింగ్ చేస్తున్న కొన్ స్టాస్ కు జైస్వాల్ నుంచి అదిరిపోయే 'దెబ్బ'

**యమా రంజుగా సాగిన మెల్బోర్న్ టెస్టు**

**అనేక ఆసక్తికర పరిణామాలకు వేదికగా నాలుగో టెస్టు**

**జైస్వాల్, కొన్ స్టాస్ మధ్య మాటల యుద్ధం**

**జైస్వాల్ కొట్టిన షాట్ కొన్ స్టాస్ డొక్కలో బలంగా తాకిన వైనం**




టెస్టు క్రికెట్ లోని మజాకు సిసలైన అర్థం చెప్పేలా మెల్బోర్న్ టెస్టు సాగింది. టీమిండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగిన ఈ పోరులో పలు ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆసీస్ జట్టులో స్లెడ్జింగ్ సంస్కృతి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ మ్యాచ్ తోనే అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టిన 19 ఏళ్ల యువ ఓపెనర్ సామ్ కొన్ స్టాస్ కూడా నోటికి పని చెప్పాడు. టీమిండియా యంగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో, అతడి ఏకాగ్రతను దెబ్బతీసేందుకు కొన్ స్టాస్ అదే పనిగా మాట్లాడడం మొదలుపెట్టాడు. దాంతో సహనం కోల్పోయిన జైస్వాల్ మాటకు మాట బదులిచ్చాడు. నీ పని చూసుకో అని కాస్త గట్టిగానే చెప్పాడు. ఆ సమయంలో స్పిన్నర్ నాథన్ లైయన్ బౌలింగ్ చేస్తున్నాడు. ఆ తర్వాత బంతిని లైయన్ ఓవర్ పిచ్ వేయగా, జైస్వాల్ ఆఫ్ సైడ్ గట్టిగా కొట్టడంతో సిల్లీ మిడాఫ్ లో ఫీల్డింగ్ చేస్తున్న కొన్ స్టాస్ డొక్కలో బలంగా తాకింది. కామెంట్రీ బాక్స్ లో ఉన్న ఇర్ఫాన్ పఠాన్, ఇతర కామెంటేటర్లు కూడా "భలే కొట్టాడు" అంటూ వ్యాఖ్యానించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తోంది.

# చేతులెత్తేసిన భారత బ్యాటర్లు.. బాక్సింగ్ డే టెస్టులో ఆసీస్ ఘన విజయం!

**మెల్బోర్న్ వేదికగా భారత్, ఆసీస్ నాలుగో టెస్టు**

**184 రన్స్ తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం**

**హాఫ్ సెంచరీ (84) తో ఒంటరి పోరాటం చేసిన యశస్వి జైస్వాల్**

**ఐదు మ్యాచుల బీజీటీ సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలోకి ఆసీస్**




బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ) సిరీస్‌లో భాగంగా మెల్‌బోర్న్ వేదికగా జరిగిన బాక్సింగ్ డే టెస్టులో టీమిండియాపై ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు ఘన విజయం సాధించింది. ఆసీస్ నిర్దేశించిన 340 పరుగుల లక్ష్యఛేదనలో భారత్ 155 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఆస్ట్రేలియా జట్టు 184 రన్స్ తేడాతో గెలిచింది. ఈ విజయంతో ఐదు మ్యాచుల బీజీటీ సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. భారత బ్యాటర్లలో యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ హాఫ్ సెంచరీ (84) తో ఒంటరి పోరాటం చేశాడు. అతనికి మిగతా బ్యాటర్ల నుంచి సహకారం కరవైంది. మధ్య రిషభ్ పంత్ కొద్దిసేపు క్రీజులో యశస్వితో కలిసి నిలబడ్డాడు. ఈ ఇద్దరూ కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు.

33 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన దశలో క్రీజులోకి వచ్చిన పంత్ కొద్దిసేపు ఆసీస్ బౌలర్లను నిలువరించాడు. క్రీజులో కుదురుకున్నట్లు కనిపించిన పంత్ 30 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ట్రావిస్ హెడ్ బౌలింగ్‌లో మిచెల్ మార్ష్ కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. యశస్వి, పంత్ ద్వయం 88 పరుగుల భాగస్వామ్యం అందించింది.

పంత్ ఔటైన తర్వాత టీమిండియా ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. వచ్చిన బ్యాటర్లు వచ్చినట్టుగా పెవిలియన్ బాటపట్టారు. యశస్వి కూడా 84 రన్స్ వద్ద అవుట్ కావడంతో భారత పరాజయం ఖాయమైంది. చివరికి రోహిత్ సేన 79.1 ఓవర్లలో 155 పరుగులకు ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా బౌలర్లలో కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్, బొలాండ్ చెరో 3 వికెట్లు తీయగా... నాథన్ లైయన్ 2, మిచెల్ స్టార్క్, ట్రావిస్ హెడ్ తలో వికెట్ పడగొట్టారు. ఆల్‌రౌండర్ షో (రెండు ఇన్నింగ్స్ లలో కలిపి 6 వికెట్లు, 90 రన్స్)తో అదరగొట్టిన కమ్మిన్స్ కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

# యశస్వి జైస్వాల్ నయా హిస్టరీ.. దిగ్గజాల సరసన చేరిన యువ సంచలనం

టెస్ట్ ఫార్మాట్‌లో ఈ ఏడాది మొత్తం 1,478 పరుగులు సాధించిన యువ ఆటగాడు

ఒక క్యాలెండర్ ఏడాదిలో అత్యధిక టెస్ట్ పరుగులు సాధించిన మూడవ భారతీయ ఆటగాడిగా నిలిచిన జైస్వాల్

మెల్‌బోర్న్ టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 82 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 84 రన్స్‌తో రాణించిన యువ బ్యాటర్




బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య మెల్‌బోర్న్‌లోని ఎంసీజీ వేదికగా జరిగిన నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా పరాజయం పాలైన విషయం తెలిసిందే. అయితే, ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్లలో అత్యధికంగా 84 పరుగులు సాధించిన యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ ఖాతాలో ఒక రికార్డు చేసింది. 2024లో టెస్ట్ ఫార్మాట్‌లో యశస్వి జైస్వాల్ సాధించిన పరుగులు 1,400 దాటాయి. ఈ ఏడాది అతడు మొత్తం 1,478 రన్స్ బాదాడు. దీంతో ఒక క్యాలెండర్ ఏడాదిలో అత్యధిక పరుగులు సాధించిన మూడవ భారతీయ బ్యాటర్‌గా యశస్వి జైస్వాల్ నిలిచాడు. అతడి కంటే ముందు 2010లో సచిన్ టెండూల్కర్ 1,562 పరుగులు, 1979లో సునీల్ గవాస్కర్ 1,555 రన్స్ సాధించి తొలి రెండు స్థానాల్లో నిలిచారు. ఇక నాలుగవ స్థానంలో వీరేందర్ సెహ్వాగ్ నిలిచాడు. 2008లో సెహ్వాగ్ 1,462 పరుగులు బాదాడు.

కాగా, మెల్‌బోర్న్ టెస్టులో జైస్వాల్ అద్భుతంగా రాణించాడు. సీనియర్ బ్యాటర్లు విఫలమైన పిచ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో 82, రెండవ ఇన్నింగ్స్‌లో 84 పరుగులు సాధించాడు.

# టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డుకు నామినేట్ అయిన బుమ్రా..



భారత స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా 2024 %×జజ% పురుషుల టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. అతనితో పాటు శ్రీలంక ఆల్‌రౌండర్ కమిందు మెండిస్, ఇంగ్లండ్ ఆటగాళ్లు జో రూట్, హ్యారీ బ్రూక్‌లు ఈ ప్రతిష్టాత్మక గౌరవానికి నామినేట్ అయ్యారు. వెన్ను శస్త్రచికిత్స తర్వాత 2023లో దక్షిణాఫ్రికాతో జరిగిన సెంచూరియన్ టెస్ట్ ఆడాడు. బుమ్రా 2024లో 13 టెస్టుల్లో 71 వికెట్లు తీశాడు. భారత తరఫున ఒక క్యాలెండర్ ఇయర్ లో 71 వికెట్లు సాధించిన ఐదో బౌలర్ గా నిలిచాడు.

కపిల్ దేవ్ 1983లో 18 మ్యాచ్‌లలో 75 వికెట్లు తీశాడు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా 12.83 సగటుతో 30 వికెట్లతో వికెట్ టేకర్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నాడు. బుమ్రా 200 టెస్ట్ వికెట్లు కూడా పూర్తి చేశాడు. ఈ ఘనత సాధించిన అత్యంత వేగంగా భారత పేసర్‌గా నిలిచాడు. జస్ప్రీత్ విశాఖపట్నంలో ఇంగ్లండ్‌పై ఆరు వికెట్ల తీశాడు. అలాగే కెప్టెన్ గా వ్యవహరించి పెర్త్‌లో 295 పరుగుల భారీ విజయాన్ని అందించాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకు ఆలౌట్ అయిన తర్వాత, బుమ్రా ఐదు వికెట్ల ఆసీస్ వెన్ను విరిచాడు. కంగారులను 104 పరుగులకు ఆలౌట్ చేసింది భారత్. ఆస్ట్రేలియా నాలుగో ఇన్నింగ్స్‌లో 534 పరుగుల ఛేదనలో బుమ్రా మూడు వికెట్లు తీసి భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్ లో బుమ్రాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును కూడా వచ్చింది. ఐసీసీ పురుషుల టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి కూడా చేరుకున్నాడు.

జస్ప్రీత్ బుమ్రా తన మొదటి టెస్ట్ మ్యాచ్ ను సౌతాఫ్రికాపై 2018లో ఆడాడు. తన మొదటి వన్డేను ఆస్ట్రేలియాపై 2016లో ఆడాడు. 43 టెస్టుల్లో 203 వికెట్లు తీశాడు. 89 వన్డేల్లో 149 వికెట్లు పడగొట్టగా.. 70 టీ20ల్లో 89 వికెట్లు తీశాడు.

# యశస్వి జైస్వాల్ ఔట్‌పై దుమారం.. ఛీటర్స్ అంటూ నిరసన




ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్ వివాదాస్పద రీతిలో ఔటయ్యాడు. 340 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన టీమిండియా..

యశస్వి జైస్వాల్(208 బంతుల్లో 8 ఫోర్లతో 84) అసాధారణ బ్యాటింగ్‌తో డ్రా దిశగా సాగింది. కానీ ఒంటరి పోరాటం చేస్తున్న యశస్వి జైస్వాల్‌ను ప్యాట్ కమిన్స్.. థర్డ్ అంపైర్ తప్పుడు నిర్ణయంతో కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు.

ఈ నిర్ణయాన్ని యశస్వి జైస్వాల్ కూడా తప్పుబట్టాడు. తన నిరసనను ఫీల్డ్ అంపైర్లకు తెలియజేశాడు. ప్రస్తుతం ఈ వికెట్ విషయంలో థర్డ్ అంపైర్‌పై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆస్ట్రేలియన్స్ ఛీటర్స్ అంటూ భారత అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

అసలేం జరిగిందంటే..?

ప్యాట్ కమిన్స్ వేసిన 71 ఓవర్లలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ఐదో బంతిని కమిన్స్ షాట్ పిచ్ బాల్‌గా వేయగా.. జైస్వాల్ థర్డ్ మ్యాన్ దిశగా భారీ షాట్ ఆడే ప్రయత్నం చేశాడు. కానీ బంతిని అంచనా వేయడంలో విఫలమైన యశస్వి జైస్వాల్ అడ్వాన్స్‌గా షాట్ ఆడాడు. దాంతో అతని గ్లోవ్స్‌ను తాకుతూ బంతి కీపర్ చేతిలో పడినట్లు కనిపించింది. అయితే ఫీల్డ్ అంపైర్ నాటౌట్ ఇచ్చాడు. వెంటనే కమిన్స్ రివ్యూ తీసుకోగా.. థర్డ్ అంపైర్ పలు యాంగిల్స్ రిప్లేలను పరిశీలించాడు. బంతి యశస్వి జైస్వాల్ గ్లోవ్‌ను తాకినట్లు స్పష్టమైన ఆధారం లేకున్నా.. ఔటిచ్చాడు. విజువల్స్ బంతి గ్లోవ్‌ను తాకినట్లు కనిపిస్తున్నా.. స్నీకో మీటర్‌లు మాత్రం ఎలాంటి స్పైక్ కనిపించలేదు. రూల్స్ ప్రకారం స్పష్టమైన ఆధారం లేనప్పుడు ఫీల్డ్ అంపైర్ల నిర్ణయానికి కట్టుబడాలి. కానీ ఇక్కడ థర్డ్ అంపైర్.. ఫీల్డ్ అంపైర్ల నిర్ణయానికి విరుద్ధంగా ఔటిచ్చాడు. దాంతో యశస్వి జైస్వాల్ నిరాశగా పెవిలియన్ చేరాడు. యశస్వి జైస్వాల్ ఔటవ్వడంతో ఈ మ్యాచ్‌పై ఆసీస్ ఫోకస్ పెట్టింది. ఓటమి నుంచి గట్టెక్కాలంటే టీమిండియా ఇంకా 18 ఓవర్లు ఆడాలి. క్రీజులో ఆకాశ్‌దీప్‌తో పాటు వాషింగ్టన్ సుందర్ ఉన్నారు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 474 పరుగుల భారీ స్కోర్ చేయగా.. భారత్ 369 పరుగులకు ఆలౌటైంది. 105 పరుగుల భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 234 పరుగులకు ఆలౌటైంది.

# ఆ భాగస్వామ్యమే మా కొంపముంచింది: రోహిత్ శర్మ




ఆస్ట్రేలియా టెయిలండర్స్ నాథన్ లయన్, స్కాట్ బోలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో ఆఖరి వికెట్‌కు జోడించిన 61 పరుగుల భాగస్వామ్యమే తమ ఓటమిని శాసించిందని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు.

ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్ బోర్న్ వేదికగా సోమవారం ముగిసిన నాలుగో టెస్ట్‌లో ఆస్ట్రేలియా 184 పరుగుల భారీ తేడాతో టీమిండియాను ఓడించింది. ఈ గెలుపుతో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో నిలిచింది.

ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన రోహిత్ శర్మ.. ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసిందన్నాడు. కఠిన పరిస్థితులు ఎదురైనా.. చివరి వరకు తమ జట్టు పోరాడిందని చెప్పాడు. జస్‌ప్రీత్ బుమ్రా, నితీష్ కుమార్ రెడ్డి అసాధారణ ప్రదర్శన కనబర్చారని కొనియాడాడు.

అవకాశాలను చేజార్చుకున్నాం.. 'ఈ ఓటమి తీవ్రంగా నిరాశపర్చింది. ఏది ఏమైనా చివరి వరకు పోరాడాలనే ఉద్దేశంతో బరిలోకి దిగాం. దురదృష్టవశాత్తు పోరాడలేకపోయాం. చివరి రెండు సెషన్లను అంచనా వేయడం కష్టం. కానీ ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో పుంజుకునే అవకాశాలు మాకు వచ్చాయి. కానీ మేం అందిపుచ్చుకోలేకపోయాం.

ఓ దశలో ఆస్ట్రేలియాను 90/6కే పరిమితం చేశాం. పరిస్థితులు కఠినంగా ఉంటాయని మాకు తెలుసు. ఇలాంటి పరిస్థితుల్లోనే కఠినమైన క్రికెట్ ఆడాలనుకున్నాం. ఈ మ్యాచ్ ఓటమికి ఏ ఒక్క సందర్భాన్నో నిందించాలనుకోవడం లేదు. మా నుంచి సరైన ప్రదర్శన రాలేదు. డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లి జట్టుగా ఎక్కడ విఫలమయ్యామో తెలుసుకుంటాం.

ఆ భాగస్వామ్యం కొంపముంచింది..

కానీ ఈ మ్యాచ్‌లో మేం చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశాం. కానీ ఆసీస్ మా కంటే అద్భుతంగా పోరాడింది. ముఖ్యంగా చివరి వికెట్ భాగస్వామ్యం మా ఓటమిని శాసించింది. 340 పరుగుల లక్ష్యం అంత సులువైన పని కాదని మాకు తెలుసు. కానీ మేం ఫ్లాట్ ఫామ్ సెట్ చేసి వికెట్లు చేతులో ఉండగా చివరి రెండు సెషన్లలో గెలుపు కోసం ప్రయత్నిద్దామనుకున్నాం. కానీ ఆసీస్ అద్భుతంగా బౌలింగ్ చేసింది. లక్ష్యాన్ని ఛేధించాలనే అనుకున్నాం. కానీ మాకు సరైన ఆరంభం లభించలేదు. మ్యాచ్ గెలిచే విషయంలో మేం వెనకబడ్డాం. నితీష్ కుమార్ రెడ్డి ఇక్కడికి తొలిసారి వచ్చాడు. ఇక్కడి పరిస్థితులు చాలా కఠినంగా ఉంటాయి. అయినా అతను అద్భుతంగా ఆడాడు.

# కొంపముంచిన రిషభ్ పంత్.. గెలిచే మ్యాచ్‌లో ఓడిన భారత్!



ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ లో టీమిండియా పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. మెల్ బోర్న్ వేదికగా సోమవారం ముగిసిన నాలుగో టెస్ట్‌లో 184 పరుగుల భారీ తేడాతో టీమిండియాను ఓడించింది. 340 పరుగుల భారీ లక్ష్యఛేధనకు బరిలోకి దిగిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 155 పరుగులకు కుప్పకూలింది. యశస్వి జైస్వాల్(208 బంతుల్లో 8 ఫోర్లతో 84) ఒంటరి పోరాటం చేయగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ప్యాట్ కమిన్స్(3/28), స్కాట్ బోలాండ్(3/39) మూడేసి వికెట్లు తీయగా.. నాథన్ లయన్(2/37) రెండు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్, ట్రావిస్ హెడ్ తలో వికెట్ తీసారు.

మరో 12 ఓవర్ల పాటు భారత్ క్రీజులో కొనసాగి ఉండి ఉంటే ఈ మ్యాచ్‌లో ఓటమి నుంచి గట్టెక్కేది. ఓ దశలో రిషభ్ పంత్(30), యశస్వి జైస్వాల్ నాలుగో వికెట్‌కు 78 పరుగుల భాగస్వామ్యంతో ఈ మ్యాచ్ డ్రా దిశగా సాగింది. దాదాపు ఈ ఇద్దరూ 22 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేశారు. ఈ ఇద్దర్నీ ఔట్ చేయలేక ఆసీస్ బౌలర్లు చేతులెత్తేసారు. ఈ క్రమంలో పార్ట్ టైమ్ బౌలర్ ట్రావిస్ హెడ్.. టెంప్టింగ్ బాల్‌తో రిషభ్ పంత్‌ను బుట్టలో వేసుకున్నాడు.

నిర్లక్ష్యపు షాట్ రిషభ్ పంత్ వెనుదిరగడంతో భారత ఇన్నింగ్స్ పేకమేడల్లా కుప్పకూలింది. రవీంద్ర జడేజా, సెంచరీ హీరో నితీష్ కుమార్ రెడ్డి(1) వెనువెంటనే ఔటవ్వడంతో ఈ మ్యాచ్‌పై ఆసీస్ పట్టు బిగించింది. నిలకడగా ఆడుతున్న యశస్వి జైస్వాల్ కూడా ఔటవ్వడంతో ఆసీస్ విజయం సునాయసమైంది.

ఐదు రోజుల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ అద్భుతంగా పోరాడినా.. టాపార్డర్ బ్యాటింగ్ వైఫల్యం కొంపముంచింది. రిషభ్ పంత్ నిర్లక్ష్యపు షాట్ ఆడకుండా డ్రా కోసం ప్రయత్నించి ఉంటే ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓటమి తప్పించుకునేది.

ఈ ఓటమితో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో ఆసీస్ 2-1తో ఆధిక్యంలో నిలిచింది. ఆఖరి టెస్ట్ జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా జరగనుంది. ఈ ఓటమితో డబ్ల్యూటీసీ ఫైనల్ రేసు నుంచి టీమిండియా దాదాపు తప్పుకుంది. అద్భుతం జరిగితే తప్పా భారత్ ఫైనల్ చేరలేదు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్.. తొలి ఇన్నింగ్స్‌లో 474 పరుగుల భారీ స్కోర్ చేయగా.. భారత్ 369 పరుగులకు ఆలౌటైంది. నితీష్ కుమార్ రెడ్డి అసాధారణ సెంచరీతో భారత్ ఈ మ్యాచ్‌లో పట్టు సాధించింది. 105 పరుగుల భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 234 పరుగులకు ఆలౌటైంది. సెకండ్ ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ మూడు క్యాచ్‌లు నేలపాలు చేయడం టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది.

# 11 ఏళ్ల నిరీక్షణకు తెర..ప్రొ కబడ్డీ విజేతగా 'హరియాణా స్టీలర్స్'



ప్రొ కబడ్డీ సీజన్-11 విజేతగా హరియాణా స్టీలర్స్ నిలిచింది. ఆదివారం పుణెలోని ఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా.. హర్యానా స్టీలర్స్, పాట్నా పైరేట్స్ జట్లు తలపడ్డాయి. పాట్నా పైరేట్స్‌తో జరిగిన ఫైనల్లో హరియాణా స్టీలర్స్ 32-23 తేడాతో విజయం సాధించింది. శివమ్ పటారే ఆల్‌రౌండ్ ప్రదర్శనతో హరియాణా జట్టు అవలీలగా విజయం సాధించింది. మహమ్మద్ రీజూ షాదులూ , వినయ్ సత్తా చాటారు. ఇదిలా ఉంటే హరియాణా స్టీలర్స్ తొలిసారి ప్రొ కబడ్డీ టైటిల్ గెలిచింది. గతేడాది ఫైనల్‌కు చేరుకున్న హరియాణా స్టీలర్స్ జట్టు రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. వరుసగా రెండోసారి ఫైనల్‌కు చేరుకున్న హరియాణా జట్టు ఈసారి విజేతగా నిలిచింది. హరియాణా స్టీలర్స్‌కు జైదీప్ సారథిగా, మన్‌ప్రీత్ సింగ్ కోచ్‌గా వ్యవహరించారు. లీగ్ దశలో తిరుగులేని ఆధిపత్యంతో నేరుగా ఫైనల్‌కు చేరిన స్టీలర్స్.. తుది పోరులోనూ అదే జోరు కొనసాగించి విజేతగా నిలిచింది. పాట్నా పైరేట్స్ జట్టు ఇప్పటికే మూడుసార్లు ప్రొ కబడ్డీ విజేతగా నిలిచింది. నాలుగోసారి విజేతగా నిలవాలని భావించిన ఆ జట్టుకు నిరాశ ఎదురైంది. తొలిసారి ప్రొ కబడ్డీ విన్నర్ కావడంతో ఆ జట్టు ఆటగాళు సంబరాల్లో మునిగిపోయారు. రెండు నెలలకు పైగా క్రీడాభిమానులను అలరించిన ప్రొ కబడ్డీ లీగ్-11వ సీజన్ నేటితో ముగిసింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 **SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**